ANDHRA JYOTHI, VIJAYAWADA, Regd No. A 375. ★★★ Telephone: 1343.

చందాలరేట్లు

	మ. నైజా	కోస్తాంధ్రా మ. నైజా
సంవత్సరానికి	28.00	31.00
ఆరు మాసాలకు	14.00	15.50
మూడు మాసాలకు	7.00	7.90
ఒక మాసానికి	2.40	2.65

మేనేజింగ్ డైరెక్టర్,
ఆంధ్రజ్యోతి, పో. బా. నెం. 334, విజయవాడ-2

ఆంధ్రజ్యోతి

123244

ఎడిటర్: నార్ల వెంకటేశ్వరరావు

ప్రాసెస్ బ్లాకులు
ఆఫ్‌టోన్, లైన్ బ్లాకులు సకాలంలో చేసియివ్వగలము
వివరాలకు క్రింది చిరునామాకు వ్రాయండి:
ఆంధ్రజ్యోతి
పో. బా. నెం. 334, విజయవాడ-2

సంపుటి 2 :: సంచిక 35 | విజయవాడ, ఆగస్టు 4, 1961 శుక్రవారం | 6 పేజీలు :: 7 నయా పైసలు

"విజ్ఞానంనుంచి ఆనందం పొందడానికి మనిషి యత్నించాలి"

బందరులో జాతీయ కళాశాల స్వర్ణోత్సవాలకు ప్రారంభోత్సవం చేస్తూ డాక్టర్ రాధాకృష్ణన్ అభిభాషణ

విద్యా విధానాన్ని కాలానుగుణంగా సవరించాలని తాత్కాలిక రాష్ట్రపతి సూచన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) మచిలీపట్నం, ఆగస్టు 3—

ఇండియా తాత్కాలిక ప్రెసిడెంట్ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్‌గారు నేడు ఇక్కడ ఆంధ్ర జాతీయ కళాశాల స్వర్ణోత్సవాలకు ప్రారంభోత్సవం చేస్తూ, ఇది దేశంలో జాతీయ సమైక్యానికి సరియైన విదర్శనమని, ఆదినుంచి జాతీయ సమైక్యానికి కృషి చేస్తున్నదని అభిభాషించారు.

ప్రస్తుతం అమలులోవున్న విద్యా విధానాన్ని సంస్కరించవలెనని, విద్యార్థులు సైనికులవలె క్రమశిక్షణతో వ్యవహరించేటట్లు చూడాలని ఆయన ఉద్బోధించారు

డాక్టర్ రాధాకృష్ణన్ తన ప్రసంగంలో ఇలా అన్నారు:

"అసతో మా సద్గమయ
తమసో మా జ్యోతిర్గమయ
మృత్యోర్మా అమృతం గమయ"

"ఈ సందేశాన్ని విద్యార్థులలో వ్యాపింపజేయాలి. ఇదే విద్యావిధానానికి ప్రాతిపదిక కావాలి.

"ఈ కళాశాల వస్తాపకులు కోపల్లె హనుమంతరావు గారు, డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్య, శ్రీ ముట్నూరి కృష్ణారావు, గార్ల కృషి ప్రశంసనీయం

"కోపల్లె ఆదర్శవాదం, పట్టాభి వాస్తవిక దృష్టి, కృష్ణారావు మేధాశక్తి ఈ సంస్థ పురోభివృద్ధికి దోహదం చేసినవి.

"విద్యా విధానాన్ని జాతీయ ప్రాతిపదికపై పునర్నిర్మించాలని అంటున్నారు కాని విజ్ఞాన శాస్త్రానికి జాతీయత అంటూలేదు. న్యూక్లియర్ ఫిజిక్స్‌కు జాతీయత ఏమిటి?

"విద్యార్థులలో సచ్ఛీలాన్ని పెంపొందించాలి.

"ఆధునికయుగం బాధలనుంచి తప్పించుకోలేము. కాని ఈ యుగాన్ని పరిస్థితులకు అనుగుణంగా మార్చుకోవాలి.

"విజ్ఞానంనుంచి ఆనందం పొందడానికి మానవుడు ప్రయత్నించాలి. ఆ విద్యనివరిచినప్పుడే ఆనందాన్ని పొందుకుంటాం."

బందరు నౌకాశ్రయం అభివృద్ధిపరచండి

అందుకు తాను చేయగల సహాయం చేస్తానని డాక్టర్ రాధాకృష్ణన్ హామీ

బందరు, ఆగస్టు 3— బందరు ప్రాచీన నౌకాశ్రయాన్ని అభివృద్ధిపరచవలసిందని, అందుకు తాను చేయగలిగిన సహాయం మంతా చేస్తానని ఉపరాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ నేడిక్కడ హామీ నిచ్చారు

బందరు పురపాలక సంఘం తనకు చేసిన సన్మానానికి డాక్టర్ రాధాకృష్ణన్ సమాధానం చెబుతూ పై విధంగా అన్నారు

ఇండియా తన స్వాతంత్ర్యాన్ని తిరిగి సాధించాలంటే ప్రజలు కలుషిత వ్యక్తిగత ద్వేషాలను త్యజించి మానవిక కారణాలనుంచి బయటపడాలని శ్రీ రాధాకృష్ణన్ ఉద్ఘాటించారు

మునిసిపల్ కౌన్సిల్ భవనంలో శ్రీ రఘుపతి వెంకటరత్నం నాయుడు చిత్రపటాన్ని డాక్టర్ రాధాకృష్ణన్ ఆవిష్కరిస్తూ, ఆయన (శ్రీ వెంకటరత్నం నాయుడు) సాహసిక అన్యాయాలపై ఎలా పోరాటం జరిపారో వివరించారు.

ఢిల్లీలో కుంభవృష్టి

నలుగురి మృతి

న్యూఢిల్లీ, ఆగస్టు 3 — వివరీతమైన వర్షాలవల్ల రాజధాని నగరంలోని వివిధ ప్రాంతాలలో నిన్న నలుగురు వ్యక్తులు వరద నీటిలో మునిగిపోయారు. వీరిలో ముగ్గురు పిల్లలు కూడా వున్నారు.

ఇళ్లు కూలిపోవడం వల్ల మరి తొమ్మిదిమంది గాయపడ్డారు.

దరిపోయిన ఈ నలుగురిలోను ఇద్దరు పిల్లలతో సహా ముగ్గురు పదిదాల్‌జంగ్ విమానాశ్రయం సమీపంలో ముడుగునీటి గొట్టం లోపలి మరణించారు. మరొక పిల్లవాడు నీటిలో ప్రవహించే ముడుగు కాల్వలో మునిగిపోయాడు

నిన్న ఉదయం మూడు గంటలనుంచి వరకొండు గంటల వరకు 8 గంటలలోను 7½ అంగుళాల వర్షం పడింది. దీనివల్ల నగరంలోని పెల్లపు ప్రాంతాలన్నీ మునిగిపోయాయి. విమాన, రైలు ప్రయాణీకులకు ఆటంకం ఏర్పడింది.

3-45. 8 30 గంటల మధ్య వర్షం విపరీతంగా కురిసింది. ఆ స్వల్ప వ్యవధిలోనే వాతావరణ శాస్త్రజ్ఞులు రికార్డుచేసినదాని ప్రకారం 7 24 అంగుళాల వర్షం కురిసింది.

ఉదయం 5-30 గంటల ప్రాంతంలో కురిసిన వర్షం హెచ్చు రికార్డును సృష్టించింది. అప్పుడు గంటకు ఒక సెంటిమీటరు చొప్పున కురిసింది. గత 86 సంవత్సరాలలోను ఇదే పెద్ద రికార్డు.

వల్లపు ప్రాంతంలోనున్న కేంద్ర రెవిన్యూ భవనాన్ని, వరద నీరు చుట్టివేసింది. జమునా నది సమీపంలోగల మూడు, నాలుగు గ్రామాలు పూర్తిగా వరదలో చిక్కుకున్నాయి

రైల్వే యార్డులో కొన్ని ప్రాంతాలు వరదలో మునిగిపోగా ఆటోమాటిక్ సిగ్నల్ పద్ధతికి ఆ తరాయం ఏర్పడింది. దీనివల్ల రైళ్ళ రాకపోకలలోకూడా ఆటంకం జరుగుతున్నది. రైళ్ళ పట్టాలు తెగిపోవడం వల్లకూడా కొన్ని రైళ్ళకు ఆటంకం ఏర్పడింది.

దేవాంతకుడు : కాలాంతకుడు

"నిన్ను వదలడం కష్టమే అనుకో! కాని వెళ్లిపోయి సుఖంగా ఉండు ఇంద్రాలయంలో అయన ఎవరో 700 కుర్రాళ్లకు సత్రం కట్టిస్తున్నాడు తెలిసిందా? పో, ఖనకసోదరా, మాతో ఎందు కీకపటాలు నీకు?"

18 అడుగుల షార్క్ చేప

ఎలాపురం, ఆగస్టు 3— తూతుకుడి సముద్రతీరంలో చేపలు పట్టడానికి వెళ్ళిన జెస్తరులకు 18 అడుగుల పొడవుగల షార్క్‌చేప ఒకటి పట్టుపడింది.

వారు ఈ షార్క్‌చేపను వంపి, మరపడవ సహాయంతో సముద్ర తీరానికి తీసుకొనివచ్చారు.

పట్టుబడిన ఈ షార్క్ చేప 1,700 పౌన్లు బరువు వున్నది. దీనిని వేలంవేసి 385 రూపాయలకు అమ్మారు.

డాక్టర్ రాధాకృష్ణన్

గన్నవరంలో తాత్కాలిక ప్రెసిడెంట్‌కు ఘనస్వాగతం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, జులై 3 — మచిలీపట్నం ఆంధ్రజాతీయ కళాశాల స్వర్ణోత్సవాలకు అధ్యక్షత వహించే నిమిత్తం వెళుతూ ఇండియా తాత్కాలిక ప్రెసిడెంట్ డాక్టర్ ఎస్. రాధాకృష్ణన్ నేటి ఉదయం గన్నవరం విమానాశ్రయంలో దిగగా, ఆయనకు ఘనమైన స్వాగతం లభించింది.

డాక్టర్ రాధాకృష్ణన్ మద్రాసునుంచి ప్రయాణంచేసిన విమానం గన్నవరం సరిగా 8-15 నిమిషాలకు వచ్చింది. ఆయన వెంట కేంద్రమంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డి కూడా వచ్చారు.

ముఖతిహస్తాలతో డాక్టర్ రాధాకృష్ణన్ విమానం దిగగానే, ఆయనకు ఆంధ్ర ప్రభుత్వం తరపున విద్యామంత్రి శ్రీ ఎస్. బి. పి. పట్టాభిరామారావు స్వాగతం చెప్పి పుష్పమాలల కృతుని చేశారు.

తనకు స్వాగత మివ్వడానికి వచ్చిన ప్రముఖులను ఇండియా తాత్కాలిక ప్రెసిడెంట్ తెలుగులో కుశలప్రశ్నలు వేయడం అందరికి ఆనందం కలిగించింది.

డాక్టర్ రాధాకృష్ణన్ "ఆంధ్రజ్యోతి" ఎడిటర్ శ్రీ నార్ల వెంకటేశ్వరరావును చూడగానే బాగున్నారా? మీ పత్రిక ఎలా వున్న"దని కుశలప్రశ్న వేశారు

డాక్టర్ రాధాకృష్ణన్‌కు విమానాశ్రయంలో ఇతరులు కూడా ప్రముఖులు స్వాగతం చెప్పారు

లెజిస్లేటివ్ కౌన్సిలు ఉపాధ్యక్షుడు శ్రీ జి ఎస్ రాజు లోకసభ సభ్యుడు శ్రీ మండలి వెంకట కృష్ణారావు, జిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఎమ్ ఆర్. అప్పారావు కలెక్టర్ ఆర్. కె. పోలీసు ఇన్‌స్పెక్టర్-జనరల్ నంబియార్, పోలీస్ డిప్యూటీ ఇన్‌స్పెక్టర్-జనరల్ ప్రహ్లాదసింగ్, టి. వి. ఎస్. చలపతి కలరు

ఇండియా తాత్కాలిక ప్రెసిడెంట్ డాక్టర్ రాధాకృష్ణన్ జాతీయ కళాశాల స్వర్ణోత్సవాలకు ప్రారంభోత్సవం చేయడానికి మచిలీపట్నం వెడుతూ గన్నవరం విమానాశ్రయంలో విమానంనుంచి దిగినప్పటి చిత్రం

వంశధారకు వరద కట్టు నిర్మాణం

శ్రీకాకుళం జిల్లాలోని కదం ప్రాజెక్టును గురించి అసెంబ్లీలో ముఖ్యమంత్రి వెల్లడి

ఆంధ్రప్రదేశ్‌లో చర్మపరిశోధన కేంద్రం స్థాపనకు కేంద్రం ఆమోదం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, ఆగస్టు 3—

రాష్ట్ర శాసనసభలో శ్రీ కాసిరెడ్డి అడిగిన ప్రశ్నకు సమాధానంగా, ఆంధ్రప్రదేశ్‌లో చర్మ పరిశ్రమ కేంద్రాన్ని స్థాపించడానికి కేంద్ర ప్రభుత్వం అంగీకరించినదని, ఆ కేంద్రంలో పరిశోధన కూడా కొనసాగగలదని లఘుపరిశ్రమలమంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ నేడు తెలియచేశారు

చర్మ పరిశ్రమలో శిక్షణ నిచ్చే పాలిటెక్నిక్‌ను స్థాపించడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని కూడా ఆయన అన్నారు. ప్రస్తుతం లిక్విడేషన్‌లోనున్న హైదరాబాద్ తోళ్ళ కంపెనీని స్వాధీనం చేసుకొనడానికి ప్రభుత్వం నిర్ణయించిందని మంత్రి వెల్లడించారు. ఆ కంపెనీ ప్రభుత్వానికి ఆరు కోట్ల వరకు ఋణపడినట్లు ఆయన తెలియచేశారు.

హిందూదేవాదాయ, మతాదాయ శాఖలో పనిచేస్తున్న ఉద్యోగులను ప్రభుత్వోద్యోగులుగానే పరిగణిస్తున్నట్లు శ్రీ ఎస్. వేమయ్య అడిగిన ప్రశ్నకు జవాబుగా దేవాదాయశాఖ మంత్రి శ్రీ చంద్రమౌళి తెలియచేశారు.

వట్లిక్‌వర్క్స్ మంత్రి తరపున ఒక ప్రశ్నకు సమాధానం చెబుతూ ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య, శ్రీకాకుళం జిల్లా పాతపట్నం తాలూకాలో కదంవద్ద వంశధారనదికి వరద కట్టల నిర్మాణాన్ని గురించి ప్రభుత్వం దర్యాప్తు జరిపించిందని తెలియ పరచారు. దానికి 49 వేలు ఖర్చు కాగలదని అంచనా వేశారని దానిని ఆంధ్ర, ఒరిస్సా ప్రభుత్వాలు సమానంగా భరిస్తాయని కూడా అన్నారు.

ఆంధ్ర ప్రభుత్వం తన వాటాను మంజూరు చేసిందని, ఒరిస్సా ఇంకా చేయవలసివున్నదని కూడా ముఖ్యమంత్రి తెలియజేశారు. ఈ పథకాన్ని ఒరిస్సా ప్రభుత్వం చేపట్టగలదనికూడా ఆయన అన్నారు.

అదే సభ్యుడు అడిగిన మరొక ప్రశ్నకు సమాధానం చెబుతూ ముఖ్యమంత్రి, పాలపట్నం తాలూకాలో ఐత్తిలివద్ద నిర్మించనున్న ఎర్రగడ్డ రిజర్వాయర్ పథకం పరిశీలన పూర్తి అయినట్లు వివరించారు దానికి మూడులక్షల 91 వేలు ఖర్చుకాగలదని కూడా ఆయన తెలియ చేశారు. ప్రస్తుతం నివేదిక పరిశీలనలో వున్నదని, పరిశీలన పూర్తి అయిన తర్వాత మంజూరు కాగలదని కూడా అన్నారు.

శ్రీ ఎం. సత్యనారాయణరాజు అడిగిన ప్రశ్నకు సమాధానం చెపుతూ ముఖ్యమంత్రి, 41 వేల రూపాయల ఖర్చుతో విజయనగరం తాలూకాలో బెల్లనమెట్టవద్ద చంపావతి నది మీద ఆనందపురం చానల్‌పై ఆనకట్ట నిర్మాణానికి ఉత్తర్వు జారీచేసినట్లు తెలియ చేశారు

ప్రజలు విరాళాలు ఇచ్చినచో ప్రభుత్వం నెల్లూరులో స్త్రీల కళాశాలను స్థాపించడానికి సహాయ పడగలదని విద్యామంత్రి తరపున శ్రీ పి రంగారెడ్డి శ్రీ ఎస్. వేమయ్యకు తెలియచేశారు.

(మిగతా 2 వ పేజీలో)

కృష్ణలంక రక్షణకు వరదకట్టల నిర్మాణం

ప్రతిపాదన పరిశీలనకై త్వరలో అధికార్ల సమావేశం ఏర్పాటు

అసెంబ్లీలో ముఖ్యమంత్రి ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, ఆగస్టు 3—

ఇటీవల సంభవించిన వరదలవల్ల విజయవాడలోని కృష్ణలంకకు సంభవించిన నష్టం గురించి, శాశ్వత వరద నిరోధక చర్యలను గురించి చర్చించాలని శ్రీ వెల్లంకి విశ్వేశ్వరరావు ప్రవేశపెట్టిన వాయిదా తీర్మానానికి స్పీకరు నేడు అనుమతి నిరాకరించారు.

కృష్ణలంకవద్ద వరదగట్లను నిర్మించే ప్రతిపాదనపై చర్చలు జరపడానికి అందుకు సంబంధించిన డిపార్టుమెంట్ల అధికారులు, మునిసిపల్ అధికారుల సమావేశాన్ని త్వరలో ఏర్పాటుచేస్తామని ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య ప్రకటించారు.

వరద గట్లను నిర్మించడానికి ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకుంటుందని హామీఇస్తూ స్థానిక స్వపరిపాలనా శాఖ మంత్రి శ్రీ ఎం. నరసింగరావు ఒక ప్రకటన చేసిన మీదట స్పీకర్ వాయిదా తీర్మానాన్ని నిరాకరించారు.

ఈ మధ్యనే నెలకొల్పిన గొట్టిపాడు బావులు వరదలో మునిపోయాయని, అందుచేత జులై 16 వ తేదీ నుంచి వాటిని ప్రారంభించడం వీలుపడలేదని మంత్రి తెలియజేశారు.

వరదలవల్ల నీటినరఫరా ప్రధానపథకానికి ఎటువంటి అంతరాయం కలగలేదని ఆయన చెప్పారు.

విజయవాడ నీటి సరఫరాను అభివృద్ధి పరచడానికి ప్రభుత్వం కాయకల్పతులా కృషి చేస్తుందని శ్రీ నరసింగరావు హామీఇచ్చారు.

ప్రస్తుతం పరిష్కరించవలసివున్న రెండు సమస్యలు - నీటినరఫరా పథకం, వరదగట్టులను నిర్మించడం అని ఆయన అన్నారు.

వరద నివారణకు గాను సుమారు ఎనిమిదిన్నర లక్షల రూపాయల వ్యయంతో గట్లను నిర్మించే పథకాన్ని తయారుచేస్తున్నారని ఇది ఆమోదించడం జరిగినట్లయితే అందుకు అవసరమైన ఋణాన్ని మంజూరుచేయడం జరుగుతుందని ఆయన వెల్లడించారు

వరదగట్ల నిర్మాణానికి అవసరమైన యావత్తు సొమ్మును ప్రభుత్వాన్ని ఋణగా కోరడానికి రెండున్నర సంవత్సరాల క్రితం విజయవాడ మునిసిపాలిటీ తీర్మానించిందని, కాని సీతానగరం, వైకుంఠపురంల మధ్య గట్ల నిర్మాణాన్ని పబ్లిక్ వర్క్సు డిపార్టుమెంట్ నిర్వహిస్తున్నందున, ఈ కార్యక్రమాన్నంతా ప్రభుత్వం ఖర్చుతో అడిపార్టుమెంటే నిర్వహించాలని స్పెషల్ ఆఫీసర్ సూచించడం జరిగిందని ఆయన తెలియచేశారు.

పబ్లిక్ వర్క్సు డిపార్టుమెంట్ నిర్మాణ ప్రారంభించిన ప్రాంతాలు మునిసిపల్ పరిహద్దులకు దగ్గర ఉన్నప్పటికి ఖర్చులో 50 శాతం రెవిన్యూబోర్డు మంజూరు చేయవచ్చునని కలెక్టర్ సూచించారని, ఈ సూచనతో రెవిన్యూ బోర్డు ఏకీభవించిందని ఆయన అన్నారు.

ఈ విషయంపై దానితో సంబంధమున్న మంత్రులు, అధికారుల సమావేశం జరపడం గురించి ప్రభుత్వం త్వరలోనే ఒక నిర్ణయం తీసుకుంటుందని శ్రీ నరసింగరావు అన్నారు.

మళ్ళీ వరదలు సంభవించే ప్రమాదం వుండడంవల్ల ఈ సమస్యపై అధికారులతో చర్చలు జరిపి, వెంటనే ఒక నిర్ణయాన్ని తీసుకొనడానికి వీలుగా మంత్రి విజయవాడకు

(మిగతా 2 వ పేజీలో)

ప్రధాని నెహ్రూతో శ్రీమనూభాయి షా భేటి

న్యూఢిల్లీ ఆగస్టు 3— కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీ మనూభాయి షా నిన్న ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూని కలుసుకున్నారు

వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖను పునర్వ్యవస్థీకరించడం గురించి ప్రధాన మంత్రిచేసిన సూచనను గురించి వారు చర్చించినట్లు తెలుస్తున్నది.

గాంధిజీ స్థాపించిన పత్రిక మూసివేత

దర్బన్, ఆగస్టు 2— దాదాపు అరవై యేళ్ళ క్రితం మహాత్మాగాంధి స్థాపించిన "ఇండియన్ ఒపీనియన్" అనే వారపత్రికను శుక్రవారంనాడు మూసివేస్తున్నారు.

ఈ పత్రిక ప్రచురణకర్త శ్రీమతి సుశీలాగాంధి ఆమె స్వర్గీయ శ్రీ మణిలాల్‌గాంధి పతీమణి.

తన ఆరోగ్యం సరిగాలేని కారణంగా పత్రికను మూసివేయాలని నిశ్చయించినట్లు ఆమె నేడు తెలియజేసింది.

పక్కమీద బాలిక మాయం

నెల్లూరు నవాబుపేటలో సంఘటన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

నెల్లూరు, ఆగస్టు 3—నెల్లూరు నవాబుపేటకు చెందిన ఒక ఇంటిలో పక్కమీద పడుండపెట్టిన ఐదునెలల బాలిక తిరిగి వచ్చి చూసేలోగా మాయమైన సంఘటన నేడు తెలియవచ్చింది.

ఆ పిల్లకోసం చుట్టు ప్రక్కలంతా గాలి చేగా బావిలో దొరికింది. ఆ పిల్లచేతికి వున్న గాజులు లేవు దీనిని బట్టి ఎవరో ఆ వస్తువుకోసం ఈ దారుణానికి తలపడి వుంటారని ఊహిస్తున్నారు.

మద్రాసుకు ఈ విషయం ఫోను చేయగా పోలీసు కుక్క "మిస్ ఫో" ఈ రోజువచ్చి బాలిక దొరికిన బావి చుట్టూ తిరిగి, గుడ్డలు వాసనచూసి, అక్కడే వున్న ఒక గోడను దూకి అక్కడవున్న ఆరు గుడెసెల పెనుకవున్న యానాది కుటుంబంలోని ఒకరిని తీసుకు వచ్చింది. అతని పేరు ముత్యాలని తెలుస్తుంది.

దగ్గుపాడు కెనాల్

స్కీము అమలు నిమిత్తం రైతులనుంచి విరాళాల సేకరణకు నిర్ణయం

ప్రస్తుతం బిల్లును సిద్ధం చేస్తున్నట్టు అసెంబ్లీలో ముఖ్యమంత్రి ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, ఆగస్టు 3—

దగ్గుపాడు కాల్వ పథకం క్రింద రైతులనుంచి ధనం సేకరించడానికి సంబంధించిన బిల్లు తయారౌతున్నదని నేటి ఉదయం అసెంబ్లీలో ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

శ్రీ జి. యల్లమందారెడ్డి, శ్రీ విశ్వేశ్వరరావులు అడిగిన ప్రశ్నలకు పబ్లిక్‌వర్క్సు మంత్రి తరపున శ్రీ సంజీవయ్య సమాధానం చెబుతూ, దగ్గుపాడు కాలవ పథకానికి 80 లక్షల రూపాయల వ్యయమౌతుందని చెప్పారు.

శ్రీ కాశిరెడ్డి వేసిన అనుబంధ ప్రశ్నకు సమాధానంగా, అయకట్టుదార్లు ఎకరానికి 200 రూపాయలు చెల్లించాలని ప్రభుత్వం నిర్ణయించిందని ముఖ్యమంత్రి తెలిపారు.

ఈ విధంగా నిర్బంధంగా ధనం వసూలు చేయడంవల్ల ప్రాథమిక సత్వాలకు ఏమైనా భంగం కలుగుతుందేమో ప్రభుత్వం పరిశీలిస్తున్నదని ఆయన వివరించారు.

కోర్టులలో తెలుగు

తాలూకా స్థాయిలో కోర్టులలో తెలుగు భాషను ఉపయోగిస్తున్నారని శ్రీ కాశిరెడ్డి అడిగిన ప్రశ్నకు సమాధానంగా ముఖ్యమంత్రి చెప్పారు.

బోధనాభాషగా తెలుగు

కళాశాలలలో ఇంగ్లీషు స్థానంలో తెలుగును బోధనాభాషగా ప్రవేశపెట్టాలని ప్రభుత్వం యోచించడంలేదని శ్రీ కాశిరెడ్డి ప్రశ్నకు సమాధానంగా విద్యామంత్రి తరపున, ప్రజాశిక్షణా మంత్రి శ్రీ పి. రంగారెడ్డి తెలిపారు.

ప్రయోగాత్మకంగా ఒకటి రెండు కళాశాలలో తెలుగును బోధనాభాషగా ప్రవేశపెట్టకూడదా? అని ప్రశ్నించగా, ఈ సమస్యను పరిశీలించడానికి యూనివర్శిటీ గ్రాంట్స్ కమిషన్ ఒక పరిశీలక సంఘాన్ని నియమించిందని, విశ్వవిద్యాలయాలు ఈ విషయాన్ని పరిశీలిస్తున్నాయని మంత్రి తెలిపారు.

కాలేజీలలో రాత్రి తరగతులు

శ్రీ కాశిరెడ్డి అడిగిన మరొక ప్రశ్నకు సమాధానంగా, వెంకటేశ్వర యూనివర్శిటీ నాన్ని నిబంధనలపైన తన అనుబంధ కళాశాలలో రాత్రి తరగతులు ప్రారంభించడానికి అంగీకరించిందని మంత్రి శ్రీ పి. రంగారెడ్డి తెలిపారు.

గత అకడెమిక్ సంవత్సరంనుంచి పి ఆర్. కాలేజి (నెల్లూరు) పి యు సి. తరగతుల కోర్సులో రాత్రి తరగతులను ప్రారంభించిందని, అయితే పి. యు సి. రెండు సంవత్సరాల కోర్సుగా చేసిందని ఆయన వివరించారు.

ఆగస్టు 4 శుక్రవారం
శ్రీ ప్లవనామ సంవత్సర
ఆషాఢ బహుళ నవమి
నవమి : రా॥ 5-10
దశమి : వ॥ 9-55
వర్జ్యం : రా॥ 10-24 నుంచి 12-4 వరకు

ఆగస్టు 5 శనివారం
శ్రీ ప్లవనామ సంవత్సర
ఆషాఢ బహుళ దశమి
దశమి : పూర్తి
కృత్తిక : వ॥ 10 50
వర్జ్యం : రా 3-58 నుంచి 5-41 వరకు

"జనమే మా జ్యోతి కరమంగా"

ఆంధ్రజ్యోతి

మంచిని పెంచండి

బాల్యంలో నున్న సర్వ సమ భావం, విశ్వజనీన దృష్టి క్రమ క్రమంగా నశించి పోతుంది. అందుకు మనం దోహదం చేయడం కూడా జరుగుతుంది. అందువల్లనే డాక్టర్ రాధాకృష్ణన్ అన్నట్టు కనీసం మన పిల్లలలోని ఆ సద్గుణాన్ని మనం పాడు చేయక పోతే చాలు.

అదేమంత సులభం కాదు. సహజంగా మనం మన పిల్లలకు విద్యా బుద్ధులను గరపుతున్నామని, వారి కేవో నీతులను బోధించి పరిపూర్ణ మానవులుగా సిద్ధం చేస్తున్నామని భావిస్తున్నామే కాని, వారిలోని అమాయికతను, మంచిని ఎంతగా కలతపరచి వారిని కలవర పెట్టుతున్నామో గమనించడం లేదు.

మన మేం చేయకపోయినా కేవలం ఆ పిల్లల మనస్తత్వాన్ని అర్థంచేసుకొని, వారి నలా సహజంగా వికసింపనిస్తే చాలును. కాని మన మందుకు పరమ విరుద్ధంగా ప్రవర్తించడం జరుగుతున్నది.

శిశు మానసం ఒక అద్దుడు కాగితంవంటిదని మనస్తాత్త్వికు లంటారు ప్రక్కనున్న వానిని అప్రయత్నంగా గ్రహించడం అందులోని సహజ సిద్ధమైన గుణం.

అందువల్ల మనం పిల్లలకెంతో పరిశుద్ధ వాతావరణంలో పెరిగే అవకాశ మివ్వనినాడు, వారు మనలోని మాలిన్యాలన్నిటిని కూడా తమ లోనికి పీల్చివేసుకుంటారు. స్వభావ సిద్ధంగా నిర్మలమైన వారి చిత్తం చెడు వడవడులకు ఆకరమవుతుంది.

కుల మతాది విభిన్నతలను వారికి చిన్నతనంనుంచే మనం అదే పనిగా నూరిపోసి. వారిలోని సర్వ సమతా దృష్టిని మలినపరుస్తున్నాము. ఇలా చేస్తున్నంత కాలం మనమెంతగా—ఆ ప్రసంగంలోనే రాధాకృష్ణ పండితులు వివరించినట్టు—సమైక్యం, జాతీయతా భావం అని ఉపన్యాసా లిచ్చినా జరుగవలసిన అడ్డుకోతలు, విలువుకోతల కార్యక్రమం యథావిధిగా కొనసాగుతునే వుంటుంది.

సమైక్యాన్ని గూర్చి, కరుణార్ద్రతను గూర్చి, పరోపకార దృష్టిని గూర్చి మనం పసికుర్రలకు ఉపదేశించనక్కరలేదు. వారిలో నిండి నిబిడీకృతంగా ఉన్న ఆ గుణ పరంపరకు విఘాతం కల్గనీని రీతిగా వారి నొక విధమైన స్వేచ్ఛా వాతావరణంలో, మామూలు సామాజిక దుర్గుణాలతలు కనబడనివిధంగా వుంచి పెంచగలగాలి.

అందుకనే అలనాటి గురుకులాలు, మున్యాశ్రమాలు విద్యా బోధన కనువైన తావులుగా ఉండినవి. నేడైనా అలాంటి వాతావరణం కలవిగా విద్యా నికేతనాలను నడప వీలులేక పోలేదు.

ఇందు కెత చిత్తశుద్ధితో మనం ప్రవర్తిస్తే అంతగా రానున్న తరాల వారినైనా ఈ విభిన్నతా విషదష్టులు కాకుండా కాపాడగలము.

నిజమే, కేవలం మానవతా దృష్టి కాని, విశ్వజనీన భావం కాని మనస్సంజనితమే కాదు. ఆ మనసెంతదైనా పరిసర ప్రభావ సంజాతం కాకుండా పెరగలేదు.

ఆ సత్యాన్నే డాక్టర్ రాధాకృష్ణన్ "నేడు ప్రపంచంలో జరుగుతున్న నేరా లన్నింటికి సాంఘిక నిర్బంధాలు, కష్ట పరంపరలు కారణ"మన్నారు.

అలాంటి పరిస్థితులలో పరివర్తనం కల్పించడం కూడా మానవశేవధి కావాలి. లోకంలోని దుఃఖం, మనః క్లేశాలు మొదలైనవి ఒక్క మానసిక వేదనలే కావు, వాటికి మూలం సాంఘిక వ్యవస్థలో, తన్ను మనిషిగా ఎదగనీని పరిసరాలలో ఎంతో కొంత పేరూని వుంటుంది.

సర్వసమానత భావనా మాత్రం కాదు. అందుకు ఆటంకాలైన సాంఘిక వివిన్నతలు రూపుమాపడం. కలిమి లేముల మధ్య నేడు పెరిగిపోతున్న ఏడు నిలువుల లోతు కందకం చేతనైనంత గబగబా పూడ్చి వేయడం అవసరం.

అటు మానసికంగా, ఇటు సాంఘికంగా మంచిని పెంచితే మనసు మానవతను పూస్తుంది. బాల్యంనుంచి వస్తున్న సద్గుణాలలా పెంపొంది, దుష్టతా దూరమై ఇహంలోనే పరంలోని పరమోత్కృష్టతను పంట వెడుతుంది.

అదే నేటి అవసరం.

(1 వ పేజీ తరువాయి)

వెళ్ళాలని కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ పి సత్యనారాయణ సూచించారు.

విజయవాడకు మంత్రి వెళ్ళడంవల్ల ఉపయోగం వుండదని, ఈ విషయంలో త్వరలో ఒక నిర్ణయాన్ని తీసుకుంటామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు.

అంతకుపూర్వం వాయిదా తీర్మానంపై మాట్లాడుతూ శ్రీ పేట బావయ్య కృష్ణలంకలో మూడువేల పక్కా గృహాలు వున్నాయని, అక్కడ సుమారు నాలుగు వేల మంది నివసిస్తున్నారని అన్నారు.

కృష్ణలంకవద్ద వరదగట్లను నిర్మించాలని ప్రభుత్వం ఇదివరలోనే ఆదేశాలను పంపినప్పటికీ, ఇంతవరకు ఆ కార్యక్రమం ప్రారంభంకాలేదని ఆయన ఆరోపించారు.

వరద నివారణకు శాశ్వతమైన చర్యలు తీసుకొనక పోయినట్లయితే అక్కడి ప్రజలు ప్రతిసంవత్సరం కష్టాలకు గురికావలసి వస్తుందని, అందుచేత వరదకట్టలను వెంటనే నిర్మించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ పి. సత్యనారాయణ మాట్లాడుతూ విజయవాడ పురప్రముఖులు ఈ విషయంలో స్పెషల్ ఆఫీసర్, కలెక్టర్‌లకు విజ్ఞప్తి చేశారని, ఈ కార్యక్రమాన్ని నిర్వహించడానికి మునిసిపాలిటీ వద్ద తగినంత ధనం లేనందున ప్రభుత్వమే ఆ పనికి పూనుకోవాలని సూచించారని అన్నారు.

వరద కట్ల నిర్మాణానికి 12 లక్షల 50 వేల రూపాయలు ఖర్చు అవుతుందని, వాటిని బాగుచేయడానికి సంవత్సరానికి 60 వేలు ఖర్చు కాగలదని అంచనా వేశారని ఆయన తెలియజేశారు.

నిర్మాణానికయ్యే ఖర్చును ప్రభుత్వం భరించి, వాటి నిర్వహణకు ప్రతిసంవత్సరం అయ్యేఖర్చును మునిసిపాలిటీ భరించాలని కోరాలని ఆయన సూచించారు.

ఈ గట్ల నిర్మాణానికి కేంద్రప్రభుత్వాన్ని, వరద సహాయ నిధినుంచి కొంత సహాయాన్ని చేయాలని కోరాలని రాష్ట్ర ప్రభుత్వానికి శ్రీ సత్యనారాయణ సూచించారు.

వరద నివారణకు గట్టిచర్యలు తీసుకోవలెనని శ్రీ ఎ. వి. నాగేశ్వరరావు, శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యలు కూడా విజ్ఞప్తి చేశారు.

వంశధారకు వరదకట్టు నిర్మాణం

(1 వ పేజీ తరువాయి)

శ్రీ కాశిరెడ్డి ప్రశ్నకు సమాధానంగా, క్షయ నిరోధక చర్యగా, 20-30 సంవత్సరాల మధ్య వయస్సుగల వారికి జిల్లా పరిషత్తులు, సమితుల ద్వారా స్రీ-నింగ్ తీయించడానికి తగిన ఏర్పాట్లుచేసే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానికి లేదని ఆరోగ్యశాఖ మంత్రి తెలియచేశారు.

తాలూకా స్థాయిలో ఎక్స్-రే కేంద్రాలను స్థాపించి, క్షయ నిరోధక చర్యలు తీసికొనవలసిన అవసరాన్ని గురించి విన్నవిస్తూ అనేక అనుబంధ ప్రశ్నలు వచ్చాయి. ధనాభావకారణాల లోటు కారణంగా తాలూకా స్థాయిలో ఎక్స్-రే కేంద్రాలను స్థాపించడం సాధ్యపడదని మంత్రి సమాధానం చెప్పారు. కేంద్రం వాటిని ఏర్పాటు చేస్తే తాము తప్పకుండా అలాగే చేయగలమని చెప్పారు.

పబ్లిక్ వర్క్సు శాఖలో ఉప కార్యదర్శిగా పనిచేసిన రామప్పపై అవినీతి నిరోధక శాఖ పెట్టిన కేసును ప్రభుత్వం ఉపసంహరించుకొనలేదని ముఖ్యమంత్రి శ్రీ పి. చౌక్కారావుకు తెలియచేశారు.

దుకాణాలవద్ద ధరల పట్టికను ప్రదర్శించాలని విద్యామంత్రి తనకు సూచించలేదని ముఖ్యమంత్రి, శ్రీ కాశిరెడ్డికి తెలియ చేశారు.

చక్కెర వేతనాల సంఘం సిఫార్సుల అమలు

శ్రీ కాశిరెడ్డి అడిగిన మరొక ప్రశ్నకు సమాధానంగా రాష్ట్రంలోని ఎక్కువ ఫ్యాక్టరీలలో చక్కెరవేతనాల సంఘం సిఫార్సులను అమలుపరచినట్టు కార్మికమంత్రి శ్రీరామచంద్రారెడ్డి తెలియ చేశారు.

ఫ్యాక్టరీల సహకార సంఘాలు తమ ఆర్థిక దుస్థితి కారణంగా వేతనాల సంఘం సిఫార్సులను అమలుపరచడంలో తమ అశక్తతను తెలియచేశాయని ఆయన అన్నారు. ప్రభుత్వం వాటిని అమలు పరచేటట్టు ఒత్తిడి చేస్తున్నదనికూడా ఆయన తెలియచేశారు.

1962 జనరల్ ఎన్నికల కార్యక్రమం

ఫిబ్రవరి 28 వ తేదీ నాటికి మొత్తం దేశంలో పోలింగ్ పూర్తి చేయడానికి ఏర్పాట్లు

అన్నిచోట్ల పోలింగ్ జరిగేవరకు ఫలితాలను ప్రకటించబోరని శ్రీ సుందరం ప్రకటన

లక్నో, ఆగస్టు 3—

వచ్చే సాధారణ ఎన్నికలకు వివిధ రాష్ట్రాలలో పోలింగ్ ప్రారంభం కావడంలో తేడా ఉన్నప్పటికీ, ఫిబ్రవరి 28 వ తేదీనాటికి దేశం మొత్తంమీద పోలింగ్ పూర్తి కాగలదని ప్రధాన ఎన్నికల కమిషనర్ శ్రీ కె. వి. కె సుందరం నిన్న ఇక్కడ తెలియజేశారు.

ఇక్కడ ఒక పత్రికా గోష్ఠిలో మాట్లాడుతూ ఆయన, ఇందుకు అవసరమైన ఏర్పాట్లను చేస్తున్నట్టు చెప్పారు.

పోలింగ్ పూర్తి అయ్యేవరకు ఎన్నికల ఫలితాలను ప్రకటించడం జరగదనికూడా ఆయన చెప్పడిచేశారు. పోలింగ్ జరుగుతుండగా కొన్ని ఫలితాలను ప్రకటించడంవల్ల పోలింగ్ జరిగేచోట ఎటువంటి ప్రభావం లేకుండా చేయడానికి ఈ విధంగా నిర్ణయించడం జరిగిందని ఆయన వివరించారు.

అఖిల భారతపక్షంగా స్వతంత్రపార్టీని గుర్తించడం గురించి ప్రస్తావిస్తూ, గత జనరల్ ఎన్నికల తరువాత ఏర్పడడంవల్ల, స్వతంత్రపార్టీ ఒక ప్రత్యేక పరిస్థితిలో వుందని, స్వతంత్రపార్టీ సమర్పించిన వివరాలను కమిషన్ పరిశీలిస్తున్నదని శ్రీ సుందరం తెలియజేశారు.

అఖిలభారత ప్రాతిపదికపై ఎన్నికల సభా అను కార్యక్రమంలో ఉద్దేశం ఎక్కువగా దీని చిన్న పార్టీలులేకుండా చూడడమేనని ఆయన అన్నారు.

ఇండియా, జపాన్‌ల చర్చల ప్రారంభం

తృతీయ ప్రణాళికకు ఆర్థిక సహాయం విషయమై

టోక్యో, ఆగస్టు 3—ఇండియా తృతీయ ప్రణాళికకు జపాన్ అప్పుగా ఇస్తున్న ఎనిమిదికోట్ల డాలర్లపై జపాన్, ఇండియాలు నేడు ఇక్కడ సంభాషణలుప్రారంభించాయి.

ఇండియా తరపున వాషింగ్టన్‌లోని ఇండియా ఆర్థిక వ్రతినిధి శ్రీ కృష్ణమూర్తి మరొక ఇద్దరు నిపుణులు ప్రాతినిధ్యం వహిస్తున్నారు.

1958 షరతులపై ఇండియాచేసిన విమర్శలదృష్ట్యా, కొత్త అప్పును ఇవ్వడానికి నిబంధనలను సడలించామని, అలా చేయడంవల్ల ఇండియా తృతీయప్రణాళికకు తోడ్పడిన వారమవుతామని జపాన్‌వారు చెప్పిడించారు.

రెండుమూడు వారాలలో ఒడంబడిక జరుగుతుందని అనుకుంటున్నారు.

తృతీయ ప్రణాళికకు జపాన్ సహాయం

దాదాపు 30 కోట్ల మేరకు లభించే అవకాశం

న్యూఢిల్లీ, ఆగస్టు 3—తృతీయ ప్రణాళిక కాలంలో ఎనిమిదికోట్ల డాలర్లు (దాదాపు 30 కోట్ల రూపాయలు) జపాన్ నుంచి సహాయం లభించగలదని తెలుస్తున్నది. దీనిని గోరఖ్ పూర్ దగ్గర ఫర్టిలైజర్ రంగంలో ఎరువుల ఫ్యాక్టరీని ఏర్పాటు చేయడానికి, జాతీపరిశ్రమ, కాస్టిక్ సోడా ఫ్యాక్టరీలకు కావలసిన ముఖ్య వస్తువులను కొనడానికి వినియోగిస్తారు.

ప్రస్తుతం ఇద్దరు భారత ప్రతినిధులు ఈ అప్పుకు సంబంధించిన షరతులు, దీనిని ఉపయోగించే విధానం మొదలైన వాటిని గురించి జపాన్‌లో సంప్రదింపులు జరుపుతున్నారు.

అడవుల అభివృద్ధి

వ్యవసాయమంత్రి శ్రీ రామచంద్రారెడ్డి ఉద్బోధ

వరంగల్లు, ఆగస్టు 3—ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ మంత్రి శ్రీ రామచంద్రారెడ్డి, అడవులను అభివృద్ధిచేయడంలో కృషిచేయాలని, అది నేడెంతో అవసరమని చెప్పారు.

వరంగల్లు సర్కిల్ కన్సర్వేటర్ ఆఫీసు భవనానికి ప్రారంభోత్సవం చేయడానికి మంత్రి వచ్చారు.

బొగ్గు, తదితర వస్తువుల ఉత్పత్తికి, భవన నిర్మాణానికి కలప అవసరం నానాటికి హెచ్చుతున్న దన్నారు

జాతీయ సంపద అనబడే ఈ అడవులను బహు జాగ్రత్తగా కాపాడడం అవసరమన్నారు.

మంత్రి వనమహోత్సవ సందర్భాన ఒక చెట్టును నాటారు.

"కొత్త ప్రభుత్వంలో కమ్యూనిస్టు ప్రాబల్యం ఉండరాదు": లావోస్ మిత్రవాద పక్షాల స్పష్టీకరణ

నాంఘెన్, ఆగస్టు 3—

లావోస్‌లో ఏర్పడనున్న మిశ్రమమంత్రి వర్గంలో కమ్యూనిస్టు అనుకూలుర ప్రభావం సాధ్యమైనంత తక్కువగా వుండాలని మితవాదపక్ష నాయకులు ప్రిన్స్ బూనోమ్, జనరల్ పూమీ నొసవాన్‌లు ప్రిన్స్ సువర్ణపూమాకు తెలియజేశారు.

మితవాద పక్ష నాయకులు నాంఘెన్‌లో ప్రిన్స్ సువర్ణతో చర్చలు కొనసాగిస్తున్నారు.

పాథెట్‌లావో నాయకుడు ప్రిన్స్ సుఫానువాంగ్ ఏర్పడనున్న ప్రభుత్వంలో నిర్వహించవలసిన పాత్రను గురించి ఈ చర్చలలో ప్రధానమైన భేదాభిప్రాయం ఏర్పడింది

సైనికాధిపత్యం కమ్యూనిస్టు అనుకూలురకివ్వరాదని పశ్చిమరాజ్యాల అనుకూల మితవాద పక్ష నాయకులు పట్టుపడుతున్నారు.

తనను తనుక ప్రధానిగా వుండమని కోరితే వస్తయితే వెంటనే ప్రిన్స్ సుఫానువాంగ్‌తో చర్చలకు జియాంగ్ కువాంగ్‌కు వెడతానని ప్రిన్స్ సువర్ణ తెలిపారు.

ఆ ప్రయాణం విరమించుకొని రాజనవంగ వర్గానను కలుసుకొని ప్రధాన మంత్రిగా నియుక్తులు కావాలని మితవాదపక్ష నాయకులు కోరుతున్నారు.

జెనీవా మహాసభ

లావోస్‌లో విదేశ సైన్యం సమస్యను తక్షణం పరిష్కరించడానికి వీలుండగా, దానిని జెనీవాసభ వాయిదావేయడాన్ని భారత ప్రతినిధి శ్రీ ఆర్దర్‌లాల్ నిన్న జెనీవాలో విమర్శించారు.

జెనీవాసభ అనేక ముఖ్యవిషయాలపై నిర్ణయాలను వాయిదా వేస్తున్నదని ఆయన అన్నారు.

ఈవేళ....

ఎలనాగల చలాకీ గిరాకీ

ఆనాదిగా కాస్త అందమైన అమ్మాయి కావలా దారులకు లోకరా ఇవ్వడం, ఎందరో బందీలను తప్పించడం ఆదీ ఉంది.

అలాగే శత్రువ్యూహంలోకి చొచ్చుకొని వెళ్ళడం, వగచారి గుట్టూమట్టూ ఎవరినో మంచిచేసుకొని రాబట్టడం, సమయానికి తుర్రుమని తూనీగలా స్వస్థలానికి చేరిపోవడం-ఇలాంటివి కూడా విలాసవతులు కొందరు చేసిన పనులే.

పరేకత్తి పట్టి పోరుకు దొరకొన్నా, అందులో కత్తితో పగం నరుక్కుంటూ పోతే, మాటల కమ్మదనంతో, రూపు రేఖల క్రమత్వంతో పూర్తిగా ఎదిరిని విరాయుధులనుచేసి ముందుకు వెళ్ళిపోవడంకూడా వెందులు పూర్వంనుంచీ అక్కడక్కడా చేస్తున్న పనే.

అందువల్లనే ప్రమీలా రాజ్యంలాంటి చోట విరోధివర్గాల పన కానవచ్చేదికాదు.

★

మగవాడెంత బలిష్ఠుడైనా, సత్త్వసారసంపన్నుడైనా, శౌర్యధైర్యసాహసాలు పేటుడైనా, త్యాగప్రపూరితుడైనా ఏమైనా కాంతలు కనబడగానే కాస్త కంగారు పడిపోవడం మామూలు.

అందునా మరింత వెన్నలా కరిగిపోయేవారు, ఆవిరిలా మనసును తేలిపోనిచ్చేవారూ కూడా ఉన్నారు.

"ఆ విప్రోత్తము వట్రవంజర నిభంబైనట్టి దెందమ్ము" ఆ అమ్మాయిగారి దర్శనంతో వానితో "గ్రావంబై, దృఢదారువై, తరుణవృక్షంబై, ఫలప్రాయమై, పూవై, తన్మకరందమై" నీళ్ళకుంబల్పునై పోవడం కూడా పూర్వమే ఉంది.

వజ్రంలాంటి మనసు రాయిఅయిందట. కర్రగా మారిందట. మొలకలా తయారయిందట. కడకు పండులా, పూవులా, తేనెలా మెత్తపడి, మెత్తపడి తుట్టతుదకు నీళ్ళకంటె కనాకష్టమై పోయిందట.

ఎందువల్ల? ఆ కుంద రదనవల్లా, ఇందువదనవల్లా.

★

ఇది తెలిసే పూర్వం మహేంద్రుడు తన సింహాసనానికి ఎవరు పెట్టే ఈ తప్పు చేసుకునేవారిని అంతదాకా రానీకుండా దారిలోనే జారిపోయేట్టు చేసేందుకు తన ఖజానాలోని డబ్బునో, తన మూలబలగంలోని మొనగాండ్రనో కాకుండా అంతఃపురంలోని అచ్చరలను, వారికితోడుగా కళలలో ఆరితేరిన గంధర్వులనూ పంపించేవాడు.

వారు ఆడీ పాడీ వేడీ మనాయనంగా ఆ తపస్విని కాస్తా కవ్వించి, నవ్వించి, కాలు జారనిచ్చి అమాంతం ఆకసంలోకి ఎగసిపోయేవారు. అతగాడేమో జారినకాలు తీసుకోలేకా, విరిగిన వెన్నెముకకు కట్టుకట్టుకోలేకా విలపించి, విలపించి తిరిగీ బట్టవిదిలించుకొని ఇంద్రపదవి కొక నమస్కారంపెట్టి ఏదోదారిని పోయేవారు.

★

ఇన్ని కచ్చుదాల్ కట్టుకున్న ముని ప్రముఖులంతా తామరస నేత్రలింద్ల బందాలే సుమా అని ఆ సుర సుందరులు ధీమాగా అనగలిగే వారు.

అదేం ఆ రోజులలోనే ఆగిపోలేదు.

ఆ తర్వాత రాజులూ వారూ విరోధుల మీద వెందులను ఉపయోగించనే ఉపయోగించారు.

నేటికీ గూఢచారి వర్గాలలో వానిలో ఎందరో ముద్దుగుమ్మలు మని మావుల లోపేసేసి పెద్ద పెద్ద గుండర గుండలనే దద్దమ్మలను చేసివేస్తూనూ ఉన్నారు.

ఈ మధ్యనే ఒక మగువ సంగతి పత్రికల కెక్కడం కూడా చూచాము.

ఇందులో మంచీ చెడూ అని విడదీయడం లేదిక్కడ. మంచికీ ఈ అందయానల నుపయోగించి మంచి లక్ష్యాలను సాధించే వారూ ఉన్నారు. చెడుకు ఈ పదవులను పంచి పాడు పనులు చేసుకునే వారూ ఉన్నారు. లేకేం?

★

అలాగే వారికి వీరికీ కీలుబొమ్మలు కాకుండా స్వయంగానే తమ తమకు బెడుకులను ఎరచేసి సొంతపనులు చేసుకునేవారూ ఉన్నారు.

అది కేవలం ఏ బ్రదుకుదెరువుకో మాత్రమే కాకుండా గజదొంగలుగా, వంచకవృత్తిలో అనేక శాఖలలో చేరి బాగా సంపాదించుకొనేవారూ ఉన్నారే ఉన్నారు.

ఇప్పుడేమో ఒక ఎలజవరాలు కాలిఫోర్నియాలోని గిబ్సన్ అనేచోట నెమ్మదిగా వన్నెల వినసకర్రలా ఒక ప్రభుత్వం కమర్షియల్ బాంకులోకే ప్రవేశించిందట.

ఆ జవ్వని కాస్త ఎర్రగా వుల్లగా వున్నట్టున్నదేమో అందరు మొగధీరులూ కళ్ళప్పగించి ఆ సౌందర్యాన్ని చూపులతోనే త్రాగివేస్తున్నట్టున్నారు.

నరాసరి ఆవిడ ఖజానా షరాబు దగ్గరకు వెళ్ళి పిస్తోలైనా చూపిందో లేదో చల్లగా అక్కడున్న 15,400 డాలర్లు చేతి సంచిలో వేసుకొని టాటా చెప్పి సరాసరి దూసుకొని పోయిందట.

"నే నెవరినీ కాల్చవలసిన అవసరమే లేదూ" అందిట ఆ సుందరాంగి.

అవును అవసర మేమున్నది గనుకా! అందుకనేగా మన వాళ్లు కటాక్షవీక్షణాలనే పటుతరబాణాలుగా రకరకాల మాటలతో ప్రయోగాలు నింపిపారవేశారు!

ఆవిడ అలాగే చూపుల తూపులతో అక్కడి సిబ్బంది ఎడదలకు తూట్లుపొడిచి వారి పైప్రాణాలు పైనే పోయేలాచేసిందేమో, వారలా చూస్తుండగానే తన పని ముగించుకొని శరవేగంతో తరలిపోయింది.

★

అంతే ఇంకా ఈ తుంటపిల్లదూ, ఆమని జేడూ వారూ వీరూ ప్రబంధకాలలోనే కాకుండా ఇక్కాలంలో నూ ఈ చక్కని చుక్కలకు బానిసలా ఉంటూ, చోవుదారులుగా పనిచేస్తూ, బరాబరులుచెప్పుదారులు వరిచేస్తూనే ఉన్నారన్నమాట!

తెలియకనే దారారబడి మన పూర్వుల అంత ఇదిగానూ?

— విశ్వం.

అదౌలా ప్రభుత్వం పట్ల పార్లమెంట్ విశ్వాసం

కాంగో కొత్త మంత్రివర్గంలో మరిద్దరితో శ్రీ గిజెంగాకు కూడా ఉపప్రధాని పదవి

లియోపాల్డ్‌విల్, ఆగస్టు 3—

సిరిల్ అదౌలా పట్ల, ఆయన కొత్త ప్రభుత్వం పట్ల కాంగో పార్లమెంటు ఉభయ సభలు తమ విశ్వాసాన్ని ప్రకటించాయని విశ్వసనీయ వర్గాల ద్వారా తెలియవచ్చింది.

స్వర్గీయ లుమంబా ప్రభుత్వంలో ఉపప్రధానిగా వున్న శ్రీ ఆంటోయిన్ గిజెంగాకు కొత్త మంత్రివర్గంలోకూడా అదే పదవి నిచ్చారు అయితే ఈ మంత్రివర్గంలో ఆయనతోపాటు మరొక ఇద్దరుని ఉపప్రధానులుగా నియమించారు.

శాస్త్రీయ కాంగో కేంద్ర ప్రభుత్వంలో ఉప మంత్రిగా వున్న శ్రీ బొలికాంగో ఒక ఉప ప్రధాని ఉత్తర, కటాంగా బలూబకత్‌పార్టీ నాయకుడు శ్రీ సెండ్వీ మరొక ఉప ప్రధాన మంత్రి.

జస్టిస్ బొంబోకో విదేశాంగమంత్రిగా వుంటూరు, లుమంబా రాజకీయ పక్ష నాయకుడు శ్రీ జెన్‌యాకి ఆంతరంగిక మంత్రిత్వశాఖ అప్పగించారు. శ్రీ ఇలియో సమాచార శాఖ మంత్రిగా పేర్కొనబడ్డారు.

ప్రెసిడెంట్ కసవుబాను ప్రెసిడెంట్ షోంబే బ్రాజావిల్‌లో కలుసుకొనడానికి ప్రయత్నించగా సమితి అడ్డుపడిందని కటాంగా ప్రభుత్వం నిన్న ఎలిజబెత్‌విల్‌లో ఆరోపించింది.

బీహార్ ఎస్. జి. ఓలపై కమిషన్

రాంచి, ఆగస్టు 3 — బీహార్ రాష్ట్ర ప్రభుత్వం, గెజిటెడ్, నాన్‌గెజిటెడ్ ఉద్యోగుల వేతనాలను పునః పరిశీలించడానికి ఒక కమిషన్‌ను ఏర్పాటు చేసిందని తెలియవచ్చింది.

ఆచార్య బదరీనాథ్ వర్మను కమిషన్ చైర్మన్‌గా నియమించారు.

మరికొందరు ప్రభుత్వాధికారులు సభ్యులుగా నియమింప బడ్డారు.

డాక్టర్ సి. వి. రామన్

పోప్ శాస్త్రజ్ఞానశాస్త్ర అకాడమీ అభ్యర్థిగా నిర్ణయం

బెంగుళూరు, ఆగస్టు 3 — "రామన్ ఎఫెక్ట్"ను కనిపెట్టిన డాక్టర్ సి వి. రామన్‌ను పోప్‌కు సంబంధించిన విజ్ఞానశాస్త్ర అకాడమీ సభ్యునిగా నిర్ణయించినట్టు రోమ్‌లోని వాటికన్ కార్యాలయం ప్రకటించింది.

గణితశాస్త్ర ప్రయోగాత్మక విజ్ఞానశాస్త్రాలలో నిష్ణాతులై ప్రపంచ ప్రసిద్ధిగాంచిన శాస్త్రవేత్తలను దేశ మత వివక్షత లేకుండా ఈ అకాడమి అభ్యర్థులుగా నిర్ణయిస్తారు. ఆయా అకాడమీల అధికారుల సిఫార్సులను ననుసరించి పోప్ ఈ అకాడమి అభ్యర్థులను నిర్ణయిస్తారు.

ఈ అకాడమిలో వుండడానికి డాక్టర్ సి. వి. రామన్ అంగీకరించారు.

దహోమీలో పోర్చుగీస్ అధికారుల దురంతం

వలసనుంచి ఖాళీ చేయాలని ప్రభుత్వం ఆదేశించగా వారు కోటకు నిప్పు పెట్టారట

లిస్బన్, ఆగస్టు 3—

పశ్చిమ ఆఫ్రికాలోని దహోమీలో పోర్చుగీసు పరిపాలన క్రింద వున్న చిన్న ప్రాంతంలోగల ఒక కోటకు నిప్పంటించిన ఇరువురు పోర్చుగీసు అధికారులను దహోమీసైనికులు పట్టుకొన్నారని పోర్చుగీసు వార్తాసంస్థ నిన్న తెలియజేసింది.

నిరాయుధులైన ఈ పోర్చుగీసు ఉద్యోగులను తర్వాత పోలీసులు నైజీరియా సరిహద్దులకు తీసుకొని వెళ్ళారని పై వార్తాసంస్థ ప్రకటన తెలుపుతున్నది.

"కానోజో అవో బాప్టిస్టాడి అజుడా" అనే ఈ ప్రాంతంలోని పోర్చుగీసువారు మొన్న సాయంకాలానికి అక్కడి నుంచి ఖాళీచేసి వెళ్ళిపోవాలని దహోమీప్రభుత్వం ఉత్తర్వు జారీచేసిన తర్వాత ఆ ప్రాంతం రెసిడెంట్, అతని సహాయుడు కోటకు నిప్పంటించారు.

పోర్చుగల్ పాలన క్రింద వున్న ఈ చిన్న ప్రాంతం ఘనా నుంచి టోగో, దహోమీల మీదుగా నైజీరియాన్నైనా కోస్తాకు సమీపంలోవున్నది. ఇక్కడ కొన్ని భవనాలు మాత్రం వున్నాయి.

పోర్చుగల్ విదేశ ప్రాంతాల మంత్రిత్వశాఖ ఒక ప్రకటనచేస్తూ, దహోమీలోని పోర్చుగీసు పరిపాలిత ప్రాంతం రెసిడెంట్, కార్యదర్శి పరిక్షితంగా నైజీరియా రాజధాని లాగోస్‌కు చేరుకున్నారని తెలిసింది.

"మా కర్తవ్యం నిర్వహించడంలో మా శక్తివంచనలేకుండా కృషి చేశాము" అని వారు పోర్చుగల్ విదేశ ప్రాంతాల మంత్రిత్వశాఖకు ఒక సందేశం పంపారట.

హిందూమహాసముద్రంలో అంతర్జాతీయ పరిశోధన

ఎర్నాకుళం, ఆగస్టు 3— 1962 లో హిందూమహాసముద్రంలో జరగనున్న అంతర్జాతీయ పరిశోధనలకు సంబంధించిన ఒక శాస్త్రీయ సమావేశం ఆగస్టు 13 వ తేదీ నుంచి 16 వ తేదీ వరకు ఇక్కడ జరగగలదని అధికారపూర్వకంగా తెలిసింది.

ఈసమావేశానికి ఆస్ట్రేలియా, ఫ్రాన్స్, బ్రిటన్, అమెరికాలకు చెందిన శాస్త్రవేత్తలు భారత ప్రభుత్వ మత్స్య పరిశ్రమాభివృద్ధి సలహాదారులు హాజరవుతారు.

1962 లో జరిగే అంతర్జాతీయ పరిశోధనలలో సమీకరించిన విషయాలపై పరిశోధన చేయడానికి ఇండియాలో రెండు పరిశోధనాకేంద్రాలను నెలకొల్పుతారు. వీటిలో వాతావరణ పరిశోధనా కేంద్రాన్ని బొంబాయిలోను, జంతుశాస్త్ర పరిశోధనశాలను కొచ్చిన్‌లోను స్థాపిస్తారు.

అంతర్జాతీయ పరిశోధనలలో పాల్గొనే వివిధ దేశాల నౌకలు సేకరించిన జంతువుల నమూనాలను పరిశోధించడానికి కొచ్చిన్‌లో నెలకొల్పనున్న జంతుశాస్త్ర పరిశోధనశాల వసతులను త్వరలో సమావేశం కానున్న విదేశీ శాస్త్రజ్ఞులు, భారత ప్రభుత్వ సలహాదారులు పర్యవేక్షిస్తారు.

జనవాక్యం

పోలియో వ్యాధి. ప్రభుత్వ సహాయం

కృష్ణాజిల్లా దివితాలూకా, దేవరకోట గ్రామంలో పోలియో వ్యాధిసోకి ఆరుగురు పిల్లలు చనిపోయారు. ఈ గ్రామంలో పోలియో వ్యాధి ఇప్పటికి 16 మంది పిల్లలకు సోకింది. ఇతరులకు కూడా సోకుతుందని ప్రజలు భయపడుతున్నారు. గ్రామపెద్దలు జిల్లాకలెక్టరును, జిల్లాహెల్త్ ఆఫీసర్‌ను కలుసుకొని పరిస్థితులు వివరించారు. ప్రస్తుతం మందులేదని హెల్త్ ఆఫీసర్ చెప్పారు. కలెక్టరు చర్య తీసుకొంటామని చెప్పారు. ప్రభుత్వం ఈ విషయంలో తక్షణమే చర్యలు తీసుకొని ఈ గ్రామంలో పోలియో వ్యాధిని నిరోధించి కాపాడవలసినదిగా గ్రామప్రజల తరపున విజ్ఞప్తిచేస్తున్నాను.

దోనేపూడి వెంకటేశ్వరరావు,
వైస్ ప్రెసిడెంటు, గ్రామ పంచాయతీబోర్డు
దేవరకోట.

• • •

ఇబ్రహీంపట్నం వరద బాధితులకు సహాయం

ఇబ్రహీంపట్నం క్వారీ వర్కర్స్ యూనియన్ తరపున వరద బాధితులకు గృహవసతి పునర్నిర్మాణం, ఆహార పదార్థాల సహాయంకొరకు కృష్ణాజిల్లా కలెక్టర్‌గారికి, హైదేసు రివిజనల్ ఇంజనీరుగారికి మెమొరాండాలు సమర్పించాము. వరద బాధితులకు తాత్కాలిక సహాయంగా కలెక్టర్ మనిషికి పావుసేరు బియ్యం చొప్పున ఉచితంగా అందచేయిస్తున్నారు. ప్రభుత్వం వరద బాధితుల పునరావాసం నిమిత్తం విరివిగా ఆర్థిక సహాయం వెంటనే చెయ్యాలని, ఇబ్రహీంపట్నం - తిరువూరు రోడ్డు ఒకటవ ఫర్లాంగు వద్ద ఒక తూమును వెంటనే నిర్మించాలని కోరుతున్నాను.

మందా ఆశీర్వాదం,
కార్యదర్శి, క్వారీ వర్కర్స్ యూనియన్
ఇబ్రహీంపట్నం.

• • •

అద్దంకి గ్రామానికి సౌకర్యాలు

అలనాడు రెడ్డిప్రభువుల పరిపాల

"జేబుదొంగ" చిత్రంలో బి. సరోజాదేవి, యం. జి. రామచంద్రన్

చిత్ర జ్యోతి

చిత్రసమీక్ష :

స్త్రీ హృదయం

జీవితంలో వసంతం కురిపించగలదు. జీవితాన్ని ఎదారిగా మార్చి వేయనూగలదు - హృదయం యివ్వగలదు, పుచ్చుకోగలదు - అడవిలో ఏమిటి, కాపుచీకటిలో ఏమిటి కాంతిరేఖలను చెలార్చగల నిండు తనం స్త్రీకే వుంది।

శేఖర్ (జెమినీ గణేశన్) కంటపడింది అటువంటి స్త్రీయే। అది ఒక కళాస్వరూపం-చదువుకున్నవాడు, కళాభిమాని అయిన శేఖర్ తన టీ తోటలను చూసివద్దామని వెళ్ళగా ఆ తోటల పిల్లగాలులలో ఆడుకొనే ఓ చిన్నారి కొమ్మ రెక్కలు విప్పుకొని అలా పాడుకొంటూ - పావురాయిలతో పలుకుకుంటూ వెళ్ళడం - ఆ అమ్మాయిని శేఖర్ చూడడం జరుగుతుంది -

ఆ అమ్మాయి పేరు నిర్మల. (పద్మిని) పాముకాటుకు తండ్రి చనిపోగా అనాథగా వున్న ఈ అందాలబిడారు చూసి జాలికిగిరి తనతో పట్నం తీసుకువచ్చి ఒక నాట్యాచార్యునివద్ద నాట్యవిద్యకు ప్రవేశపెడతాడు.

నాట్యాచార్యుడు అమృతయ్య నిర్మలలో వున్న కళా తత్త్వాన్ని, కళాభిమానాన్ని గుర్తించి-ఉత్తమ నర్తకిగా చెయ్యడానికి పూనుకొంటాడు. కాని శేఖర్ నుంచి అమృతయ్య

విజయావారి "జగదేక వీరుని కథ"లో బి. సరోజాదేవి

ఈ సమయంలో ఓ వాగ్దానం తీసుకొంటాడు-నిర్మల జీవితం పూర్తిగా కళకే వినియోగపడుతుందన్నదే ఆ వాగ్దానం.

నిర్మల ఉత్తమ నర్తకిగా తయారవడంతో తన ఆశయం ఫలించిందని శేఖర్ ఆనందిస్తాడు. జీవితాలలో అనుకోకుండా జరిగిపోయే ఎన్నో విచిత్రాలకు-మానవుడు కీలుబొమ్మ!

మొట్టమొదట నిర్మలను తేయాకు కోటలలో చూసినప్పుడు శేఖర్ ఆమెఅందాన్ని ఆరాధించాడు-కాని అమృతయ్య మాటతో ఆమె కళా హృదయాన్నే ఆరాధించసాగాడు. కాని, నిర్మలలో అంతర్లీనంగా శేఖర్ మీద వుండే భక్తి గౌరవాలు-ప్రేమగా రేకలు విప్పుకొన్ని, తియ్యని కలలుగా సుదూరాలు విరకిమ్మసాగాయి. జీవితంలో అందులో స్త్రీకి ఇది తప్పనిసరి బ్రహ్మ పరీక్ష-సహజ సిద్ధమైన యౌవ్వన కోర్కెలు పెల్లుబికి శేఖర్‌ను వివాహ మాడాలనే భావంలోకి తీసుకు వెడతాయి.

నిర్మలను చెల్లాడిలే ఆమె కళోపాసన కెక్కడ భంగం వాటిల్లుతుందో నన్న భయంతో-ఇష్టం లేకపోయినా ప్రతిభ అనే శబ్దాన్ని ఇంటి అమ్మాయిని-తన తండ్రి వేసిన లక్ష రూపాయల అప్పు తీరనుందనే ఉద్దేశంతో-పెళ్ళాడుతాడు.

ప్రతిభ తండ్రి సచ్చిదానందం శేఖర్ తండ్రి వీరస్వామి మిత్రులు కూడాను కోరస్వామి బ్యాంకు వారికి పడిన లక్ష రూపాయలబాకీ తను తీరుస్తానని మాట

సమర్పణ : నవ్యకళామందిర్
నిర్మాత : టి. రాజగోపాలరెడ్డి
కథ, దర్శకత్వం : శ్రీధర్
ఫొటోగ్రఫీ : విన్సెంట్
సంగీతం : విశ్వనాథ్
మాటలు, పాటలు : ఆరెత్తి సుబ్బారావు

— ఇందులో —

పద్మిని-జెమినీ గణేశన్

తంగవేలు, టి. ఆర్. రామచంద్రన్, కె. నటరాజన్, తాండవం లలిత, మనోరమ—మొదలగువారు.

యిస్తాడు సచ్చిదానందం - శేఖర్, ప్రతిభలకు వివాహం జరుగుతుంది.

కాని, శేఖర్ నిర్మలను చూస్తూ-వెడుతూ వస్తూండడంతో ప్రతిభ అపార్థం చేసుకుని భర్త శేఖర్‌ని, నిర్మలని నానా మాటలూ అని గర్వంతో పుట్టింటికి వెళ్ళిపోతుంది-తన భర్త తనను సరిగా చూడడంలేదని, ప్రేమగా చూడడని ఒకటికి రెండు చెప్పి తండ్రి మనసులో ఒకటికి మూడు తప్పడు అంపనాలకు ప్రారంభోత్సవం చేస్తుంది.

కూతురు మాటలు నమ్మిన సచ్చిదానందం, బ్యాంకు బాకీ లక్షకూ నోటీసు యిప్పించి ఇల్లు వేలానికి పెట్టిస్తాడు.

శేఖర్ తండ్రి ఆ అవమానం భరించలేక చనిపోతాడు - శేఖర్ ఆ అవమానాన్ని పంచుకొని, తండ్రి ఋణాన్ని తీర్చలేకపోయేనే అన్న విచారంతో ఊరువదలి వెళ్ళిపోతాడు.

వచ్చని జీవితంలో పెనుతుపానులు - ఎడారి బ్రతుకుల్లో వసంతగీతాలు? కళకళలాడవలసిన ప్రతి భజీవితం వరకమైపోతుంది, కళారాధనతో నిండిన నిర్మల హృదయంలో కోటి గాలిబానలు ఒక్కసారే రేగుతాయి, హాయిగా జీవితానందంతోవుండే శేఖర్ జీవితం రోతగా - బాటంతా ఎడారిగా మారిపోతుంది.

నిర్మల హృదయంలో శేఖర్‌కు యింకా పూజ లభిస్తూనేవుంది - శేఖర్ ఆనందం తన పరమానందంగా భావించే నిర్మలకు శేఖర్ కుటుంబంలో బ్రద్దలయి అగ్ని పర్వతం ధ్వని వినిపిస్తుంది - సంగతులు వినిపిస్తాయి.

నిర్మల హృదయంలో ప్రతిష్ఠించుకున్న శేఖర్ ప్రతిమ పాదరో ఒంటరిగా కనుపించింది నిర్మలకు-హృదయం దహించుకుపోయింది-కర్తవ్యం! తనకోసం నిలచిన శేఖర్‌కోసం తన సర్వశక్తులూ ధారపోసి అతని ఇల్లు చిలబెట్టాలని నిశ్చయించుకొని-దేవ మంతటా బహిరంగ నాట్య ప్రదర్శనలు

చేతనావారి "గుళ్లోపెళ్లి"లో రమణమూర్తి, బాలయ్య

విదేశవార్తలు

జకార్తాలో భారత చిత్రోత్సవం

జకార్తాలో జరగవలసిన భారత చిత్రోత్సవం వాయిదా పడిన విషయం విదితమే ఆగస్టు మూడవ తేదీనుంచి ఈ ఉత్సవాలు ప్రారంభం అవుతున్నాయి. ఈ ఉత్సవాలను భారత ఫిలింఫెడరేషన్ సహకారంతో భారతప్రభుత్వమే నిర్వహిస్తున్నది.

తొమ్మిదిమంది సభ్యులుగల భారత ప్రతినిధి వర్గానికి దక్షిణ భారత ఫిలిఛాంబర్ అధ్యక్షుడు శ్రీ ఎ. ఎల్. శ్రీనివాసన్ నాయకత్వం వహిస్తున్నారు. ఈ ప్రతినిధివర్గంలో జెమినీగణేశన్, సావిత్రిగణేశన్‌లు దక్షిణ భారత ప్రతినిధులుగా పాల్గొంటున్నారు.

ఇరాక్‌లో భారతీయ బాల చిత్రాలు

బాలల చిత్ర సంఘంవారు నిర్మించిన ఐదు చిత్రాలు అరబిక్ భాషలోకి అనువదించబడుతున్నాయి. ఈ చిత్రాలను టెలివిజన్‌లో ఇరాక్‌లో బాలలకోసం ప్రదర్శిస్తారు.

ఇవే కాకుండా మరికొన్ని చిత్రాలుకూడా యిలాగే అనువదించ బడతాయని బాలల చిత్ర సంస్థ కార్యదర్శిఅయిన శ్రీ మహేంద్ర నాథ్ తెలిపారు.

"యుద్ధము - శాంతి" చిత్ర నిర్మాణం

విశ్వ విఖ్యాత నవలాకారుడు, రచయిత టాల్‌స్టాయ్ రచించిన "వార్ అండ్ పీస్" (యుద్ధము-శాంతి) చలనచిత్రంగా తీయడానికి స్ట్రిప్పువని మొదటిభాగం పూర్తయిందట.

ఈ చిత్రం మూడుభాగాలుగా ఈ శీతాకాలంలో చిత్రీకరించడం జరుగుతుందని సోవియట్ చలనచిత్రదర్శకుడు సెర్జీబొందర్‌చుక్ తెలిపారు.

వెనిస్ చిత్రోత్సవానికి "పరేఖ్" ఎన్నిక

ఈ నెలలో ప్రారంభం కానున్న వెనిస్ చిత్రోత్సవంలో పాల్గొనడానికి భారత ప్రభుత్వం బిమల్‌రాయ్ నిర్మించిన "పరేఖ్" చిత్రాన్ని ఎన్నికచేసినట్లుగా తెలుస్తున్నది.

యిచ్చి లక్ష రూపాయలు సంపాదించి-వేలం వేస్తున్న బ్యాంకివారికికట్టి ఒక ఆఖరి ఉత్తరం కూడా యిచ్చి వెళ్లిపోతుంది.

చేసిన పొరపాటు, వద్ద తొందరపాటు గ్రహించడానికి కొంత సమయం జ్ఞాపకార్థం తీసుకొన్నా-ప్రతిభకు ఈ సమయానికే జ్ఞానోదయం కలిగి తనవల్లనే భర్త బాధలకు-తన బాధలకూ మూలమని గుర్తించి ఇల్లు చదలి వెళ్లిపోతుంది.

ఇక జీవితంలో ఏ ఆశా ఫలించదని ప్రాణత్యాగానికి బయలుదేరుతుంది నిర్మల-నిర్మలనే అనుకొని ప్రతిభను రక్షించడానికి

షా ఫిల్మ్స్ "కష్టసుఖాలు" లో శివాజీ గణేశన్

వెళ్ళగా నీటిలోపడి చచ్చిపోతుంది ప్రతిభ: నిర్మలనూ శేఖర్‌నూ ఆశీర్వదించే ఒక ఉత్తరంతోసహా!

అదే సమయానికి నిర్మల అక్కడకు రావడం తనను ఏకాకిని చేయవద్దని శేఖర్ చెప్పడంతో-తిరిగి ఆ రెండు హృదయాలూ ఏకమై ఏకంగా వసంత గీతగానం చేస్తాయి-శ్రీధర్ డైరెక్షన్, స్క్రీన్‌ప్లే బాగున్నాయి-ముఖ్యంగా విన్సెంట్ ఫొటోగ్రఫీ చాలా బాగుంది. శివతాండవ ఘట్టం-చిత్రీకరణలో, ఫొటోగ్రఫీలో తారాస్థాయిలో సాగింది డబ్బింగు చిత్రమైనా "స్త్రీ హృదయం"ను గురించి చక్కని కథను వినిపించే చిత్రం.

విశల్ ప్రొడక్షన్స్‌వారి "వరలక్ష్మీ వ్రతం"లో కాంతారావు, కృష్ణకుమారి

భాస్కర్ ప్రొడక్షన్స్ "మోహినీ రుక్మాంగద" (ఏకాదశి మహాత్మ్యం)లో బాలయ్య

చిత్రవార్తలు

ఫిలిం ఇన్‌స్టిట్యూట్ సలహా సంఘం

పూనాలోని ఇండియా ఫిలిం ఇన్‌స్టిట్యూట్ విషయంలో అన్ని విధానాలకు సంబంధించిన విషయాలపై ప్రభుత్వ సమాచార శాఖకు సలహా లివ్వడానికి భారత ప్రభుత్వం ఒక కమిటీని ఏర్పాటు చేసింది.

ఈ సలహా సంఘానికి భారత ప్రభుత్వ సమాచార మంత్రి డాక్టర్ బి. వి. కేస్కర్ అధ్యక్షుడుగా వుంటారు. సభ్యులుగా శ్రీయుతులు శ్రీ పాడియా, సత్యజిత్‌రాయ్, కె. సుబ్రహ్మణ్యం, యన్. కృష్ణస్వామి, బి. యం. తాతా, డి. జి. కార్వే, శ్రీమతి దుర్గాభోపే, పూనా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్, మహారాష్ట్ర సాంకేతిక విద్యా డైరెక్టర్, ఫిలిమ్స్

శాంతికళా ఫిలిమ్స్ "శాంత"లో అంజలి

డివిజన్ కంట్రోలర్, ప్రొడ్యూసర్, పూనాలోని ఇండియా ఫిలిం ఇన్‌స్టిట్యూట్ ప్రిన్సిపాల్ వుంటారు.

కవిత చిత్రావారి "వాగ్దానం"

కవితచిత్రావారి "వాగ్దానం" ఈ వారంలో షూటింగు పూర్తవుతుంది. ఈ చిత్రాన్ని సెప్టెంబర్ ఆఖరువారంలో విడుదలచేయనున్నట్లు తెలుస్తున్నది.

మన్మథ విజయం

మహేశ్వరీ ప్రొడక్షన్స్‌వారు "మన్మథ విజయం" అనే చిత్రాన్ని నిర్మించడానికి సన్నాహాలు పూర్తిచేశారు. ఒక పాటను కూడా రికార్డు చేశారు. శ్రీ అరుద్ర వ్రాసిన

హిందీ చిత్రాలు

3 హిందీ చిత్రాలలో జమున

ప్రసాద్ ప్రొడక్షన్స్‌వారు నిర్మించనున్న హిందీ "భార్యా భర్తలు" చిత్రంలో జమున నాయికా పాత్రకు బుక్ అయిందని తెలుస్తున్నది. క్రితంలో ఈ పాత్రకు షహీదారెహమాన్ అనుకొన్నారు. ఇదేకాకుండా మరో రెండు హిందీ చిత్రాలలో కూడా జమున బుక్ అయిందని తెలుస్తున్నది. జమునతో నాయక పాత్రను రాజేంద్రకుమార్ ధరిస్తున్నారు.

తెలుగులో జయప్రదంగా నడిచి శతదినోత్సవాలను జరుపుకొన్న ఈ హిందీ చిత్రానికి శ్రీ శాతినేని ప్రకాశరావు దర్శకత్వం వహిస్తున్నారు.

విల్మాలయావారి ప్రొడక్షన్ నెం. 8

విల్మాలయా వారి ఎనిమిదవ చిత్రం తాలూకు మొదటి పాట ఈ మధ్య మహబూబ్ స్టుడియోస్‌లో రికార్డ్ చేశారు. శ్రీ బిహారీ రచించిన ఈ గీతాన్ని ఆశాభోస్లే, మహమ్మద్ రఫీలు పాడారు. సంగీతం: ఓ. పి. నయ్యార్ సమకూర్చారు. దర్శకత్వం: రాజ్‌ఖోస్లా.

ఈ చిత్రంలో జాయ్ ముఖర్జీ, సాధన ప్రముఖ పాత్రలు ప్రధాన భూమికలు నిర్వహిస్తున్నారు. ఇంకా దూర్‌బల్, రాజేంద్రనాథ్, మల్లిక, జగదీశ్‌రాజ్, శ్యామ్‌ఘటర్జీ మున్నగువారు నటిస్తున్నారు.

కానూన్

అపరాధ పరిశోధక చిత్రమైన బి. ఆర్. ఫిలింస్‌వారి "కానూన్" హిందీ చిత్రం ఆంధ్రదేశంలో ముఖ్యకేంద్రాలలో ఆగస్టు 11 వ తేదీన విడుదల కానున్నది. ఈ చిత్రం ఉత్తర హిందూదేశంలో మహావిజయం పొందింది. ఈ చిత్రానికి దర్శకత్వం బి. ఆర్. ఛోప్రా. ఇందులో అశోక్‌కుమార్, రాజేంద్రకుమార్, నందా మొదలగువారు నటించారు.

శ్రీ సింహాచల క్షేత్రమహిమ

శ్రీ సరస్వతీ మూవీస్ సతకంక్రింద ప్రప్రథమంగా ఒక మహిళ చిత్ర నిర్మాతగా-"శ్రీ సింహాచల క్షేత్రమహిమ" అనే చిత్రాన్ని నిర్మించడానికి సన్నాహాలు జరుగుతున్నాయి.

ఈ చిత్ర నిర్మాణానికి గత నెల 10 వ తేదీన మద్రాస్ గోల్డెన్ స్టూడియోస్‌లో దర్శకుడు, నిర్మాత శ్రీ యల్. వి. ప్రసాద్ ప్రారంభోత్సవం జరిపారు. తెలుగు చలనచిత్ర పరిశ్రమలో చిత్ర నిర్మాతగా మహిళ ముందుకురావడం యిదే ప్రథమం.

శతచిత్రతార శ్రీమతి సావిత్రి

ఆంధ్ర, తమిళ రంగాలలో ప్రసిద్ధనటిగా పేరుపొందిన శ్రీమతి సావిత్రి త్వరలోనే శతచిత్ర దినోత్సవం జరుపుకోనున్నది. ఈ నాటి వరకు ఆమె 98 చిత్రాలలో నటించింది.

సుమారు ఒక దశాబ్ద కాలంలో యిన్ని

కవిత చిత్రావారి "వాగ్దానం"లో నాగేశ్వరరావు, కృష్ణకుమారి



సారధివారి "కలసి వుంటే కలదు సుఖం" లో హరనాథ్, గిరిజ, యన్. టి. రామారావు

వర్గ, మత ద్వేషాలను రెచ్చగొట్టే వారిపై చర్యలకు అధికారం

—పార్లమెంట్ సమావేశానికి కొత్త బిల్లు

న్యూ ఢిల్లీ, ఆగస్టు 3—

వర్గ విద్వేషం, కుల, మత విభేదాలు మున్నగునాటిని ప్రబోధించడాన్ని శిక్షించడానికి వీలుగా భారతీయ శిక్షాస్మృతిని సవరించడానికి ఉద్దేశించిన ఒక బిల్లును పార్లమెంట్ ప్రస్తుత సమావేశంలో ప్రవేశపెట్టనున్నారు.

ఈ బిల్లును భారత ప్రభుత్వం ఆమోదించింది గత జూన్ నెలలో ఢిల్లీలో జరిగిన రాష్ట్ర ముఖ్యమంత్రుల సమావేశం కూడా ఈ బిల్లును ఆమోదించింది.

కుల, మత ప్రాతిపదికపై ఎన్నికలలో ఓటు చేయడం అవినీతి అని ప్రజలకు విజ్ఞప్తి చేయడానికి వీలుగా ఎన్నికల చట్టాన్ని సవరించడానికి ఉద్దేశించిన ఒక బిల్లును కూడా కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో ప్రవేశపెట్ట నున్నది.

భారతీయ శిక్షాస్మృతిని సవరించడంవల్ల కుల, మత విభేదాలను రెచ్చగొట్టే వ్యక్తులను శిక్షించడానికి జిల్లా అధికారులకు, న్యాయస్థానాలకు అధికారాన్ని కలగ జేస్తారు. దీని వల్ల మత కలహాలను అరికట్టడానికి వీలు కలుగుతుందని ఆశిస్తున్నారు.

డాక్టర్ యు. కృష్ణారావు కాలధర్మం

మద్రాసు అసెంబ్లీ స్పీకర్

మద్రాసు, ఆగస్టు 3— మద్రాసు రాష్ట్ర శాసన సభాపతి డాక్టర్ యు. కృష్ణారావు రాత్రి 1—35 గంటలకు మృతిచెందారు. ఆయన వయస్సు 61 సంవత్సరాలు.

స్వర్గీయ డాక్టర్ కృష్ణారావు కొన్నాళ్ళుగా కాన్సర్ వ్యాధితో బాధపడుతున్నారు. గత మార్చి నెల మూడవ వారంలో ఆయన జబ్బుపడేవరకు అధికార విధులను నిర్వహిస్తూనే వున్నారు. గత వారంలో ఆయన పరిస్థితి మరింత తీవ్రరూపం దాల్చింది.

డాక్టర్ కృష్ణారావుకు ముగ్గురిపిల్లలు, భార్య, ఇద్దరు కుమారులు, అయిదుగురు కుమార్తెలు వున్నారు.

ఆయన 1930 నుంచి కాంగ్రెస్ సభ్యులుగా వుంటున్నారు.

జీవిత సంగ్రహం

డాక్టర్ ఉడిపి కృష్ణారావు 1900 సంవత్సరంలో ప్రసిద్ధ సారస్వత బ్రాహ్మణ కుటుంబంలో జన్మించారు.

మద్రాసులో ప్రముఖ వ్యక్తిగా పేరు గాంచి, 1937-39 లో లెజిస్లేటివ్ కౌన్సిల్ అధ్యక్షుడుగా పనిచేసిన స్వర్గీయ డాక్టర్ రామారావు కుమారుడు.

డాక్టర్ కృష్ణారావు ప్రముఖ వైద్యుడుగానే గాక, ప్రజా జీవితంలో కూడా ప్రఖ్యాత వ్యక్తిగా పేరు గాంచారు. మద్రాసు నగర పురపాలక సంఘానికి 20 సంవత్సరాలకు పైగా సేవచేశారు. 1947-48 లో మేయరుగా కూడా పనిచేశారు.

భారతదేశం స్వాతంత్ర్యం పొందిన తర్వాత జరిగిన మొదటి జనరల్ ఎన్నికలలో మద్రాసు హార్బర్ నియోజక వర్గం నుంచి శాసనసభకు ఎన్నికైనారు. శ్రీ సి. రాజగోపాలాచారి మంత్రివర్గంలో ఆయన పరిశ్రమలు, కార్మిక శాఖ, రవాణా, సహకార శాఖలకు మంత్రిగా వున్నారు. 1954 లో రాజాజీ మంత్రివర్గం రాజీనామా చేసేవరకు ఆ పదవిలోనే వున్నారు.

1957 లో జరిగిన ఎన్నికలలో అదే నియోజకవర్గంనుంచి తిరిగి శాసనసభకు ఎన్నికై, 1957 ఏప్రిల్ 30 వ తేదీన స్పీకర్‌గా ఎన్నికయ్యారు. చనిపోయేవరకు ఆ పదవిని కడుసమర్థతతో నిర్వహించారు.

గద్వాలలో భారీ వర్షాలు

ఒకవ్యక్తి మరణం : 300 ఇళ్ళు ధ్వంసంకాగా 24 వేల ఆస్తి నష్టం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 3—గత ఆదివారం వారాలలో కురిసిన భారీవర్షాలవల్ల మహబూబ్‌నగర్ జిల్లా గద్వాలలో 307 ఇళ్లు కూలిపోయినట్లు నిన్న ఇక్కడకు చేరిన అధికార వార్తలవల్ల తెలిసింది

ఒక ఇల్లు పడిపోవడంతో అయింటిలో గల ఒక ముసలమ్మ మరణించింది.

దీనివల్ల దాదాపు 24 వేల రూపాయల వరకు నష్టం సంభవించి వుంటుందని అంచనా వేశారు.

హైదరాబాద్ ఆగస్టు 3—స్వతంత్ర పార్టీ ధనవంతుల పార్టీ అని శ్రీ కాళేశ్వరరావు నిన్న అసెంబ్లీలో పేర్కొనగా "ఉభయ సభలలోని తమ పార్టీ సభ్యులు తమ వ్యక్తిగత ఆస్తులను ఏ పార్టీ సభ్యుల ఆస్తులతోనైనా మార్చుకొనడానికి తాము సిద్ధమని స్వతంత్రపార్టీ సభ్యుడు శ్రీ వి. రాజగోపాలనాయుడు సమాధాన మిచ్చాడు.

ధరవరలు

విజయవాడ ధాన్యం ధరలు

విజయవాడ, ఆగస్టు 3—

(76 కిలో గ్రాం)		రు. న. పై. కొత్తవి
ఎన్. టి. టి. ధాన్యం	,	30-00
అక్కుళ్ళు ధాన్యం	,,	28-50
కనుమ ధాన్యం	,,	28-50
కిడి ధాన్యం	,,	33-00
వంకవన్నాలు	,,	31-00
టి. 12 ధాన్యం	,,	29-00

విజయవాడ బియ్యం ధరలు

(100 కిలో గ్రాం)

అక్కుళ్ళు బియ్యం	,,	59-50
కనుమ బియ్యం	,,	60-00
టి 12 బియ్యం	,,	60-00
వన్నాలు బియ్యం	,,	64-00
ఎన్. టి. టి బియ్యం	,,	64-00
నల్చిబియ్యం సూకలు	,,	42-00
నల్చి తవుడు (74 కిలో గ్రాం)		10-00 14-00

అపరాల ధరలు

(100 కిలో గ్రాం)

పచ్చపెసలు మాగాణివి	,,	47-50
మినుములు	,,	52-00
కందులు	,,	44-00

పేరుశనగ ధరలు

పేరుశనగనవింది	(70 కిలో గ్రాం)	26-25
పేరుశనగనూనె	(10 కిలో గ్రాం)	22-50
పేరుశనగపప్పు	(80 కిలో గ్రాం)	38-50

గోతాముల ధరలు

విజయవాడ, ఆగస్టు 3—

గోతాములు 100 కి : డి. డబ్ల్యు	130-00
ఫార్వర్డ్ ఆర్డినరీ నుంచి డి వెంబరు	130-00
దారపంచులు 100 కి	126-00

కొబ్బరికాయ ధరలు

విజయవాడ, ఆగస్టు 3—

పాతవి వెయ్యి	218-00
కొత్తవి వెయ్యి	208-00

విజయవాడ బులియన్ మార్కెట్

విజయవాడ, ఆగస్టు 3—

బంగారం పాట్లా	142-25
,, నూసా	142 00
కవరన్	96-25
వెండి నూసు తులాలు	229-00
,, తులం	2 31

కలకత్తా బులియన్ మార్కెట్

కలకత్తా, ఆగస్టు 3—

వెండి రెడీ	200-09
వెండి ఫార్వర్డ్	200-09
కవరన్	95- 2

బొంబాయి బులియన్ మార్కెట్

బొంబాయి, ఆగస్టు 3—

బంగారం రెడీ	120.55
ఫార్వర్డ్	120.65
వెండి రెడీ	201-50
ఫార్వర్డ్	202 35
కవరన్	94 00

మద్రాసు బులియన్ మార్కెట్

మద్రాసు, ఆగస్టు 3—

కవరన్		95.00
బంగారం రెడీ		123.00
ఫార్వర్డు		121 00
వెండి	100 తులం	204.50
వెండి	1 తులం	2-10

బొంబాయి మార్కెట్

బొంబాయి, ఆగస్టు 2—

ఆముదం	170 50
వేరుశనగ	220.00
అవిసెగింజలు	98 22
కతిగింజలు	98.50

ఏజంటు కావలెను

కృష్ణా జిల్లా "మానికొండ"లో మా "ఆంధ్రజ్యోతి" దినపత్రికను తమ స్వంత బాధ్యతపై విక్రయించుటకు ఏజంటు కావలెను.

సర్క్యులేషన్ మేనేజరు, "ఆంధ్రజ్యోతి"

"సంకుచితాభిమానాలతో కాదు జాతీయ సమైక్యం సిద్ధించదు"

మద్రాసులో డాక్టర్ రాధాకృష్ణన్ ఉద్ఘాటన

మద్రాసు, ఆగస్టు 2—

"జాతీయ సమైక్యాన్ని గురించి ప్రతివారు ఏదో మాట్లాడుతున్నారు. కాని అమాయకులైన పిల్లలతోకూడా కుల, మత, రాష్ట్ర దురభిమానాన్ని పుణికిపుచ్చుతున్నంతకాలం ఈ జాతీయ సమైక్యం ఎలా సిద్ధిస్తుంది?" అని తాత్కాలిక ప్రెసిడెంట్ డాక్టర్ రాధాకృష్ణన్ నేడిక్కడ అన్నారు.

విద్య కేవలం సమాచారాన్ని తెలియజేయడమే గాక, ప్రజలకు చక్కని నడవడిని నేర్పి, ఉత్తమ మానవులుగా తయారు చేయడాన్ని లక్ష్యంగా పెట్టుకోవాలని డాక్టర్ రాధాకృష్ణన్ ఉద్ఘాటించారు.

మెరీనాలో సెనేట్ భవనానికి ఆనుకునివున్న స్థలంలో కొత్తగా కట్టిన మద్రాసు యూనివర్శిటీ శతాబ్ది ఉత్సవ భవనాలకు ప్రారంభోత్సవం జరుపుతూ డాక్టర్ రాధాకృష్ణన్ పైవిధంగా అన్నారు.

"మానవత అంటే నాగరికత అని అర్థం. ఔదార్యం అంటే, కులం జాతి, మతం భిన్నమైనా, తోటిమానవుని స్నేహంతో, గౌరవంతో చూడగలగడం" అని ఆయన అన్నారు.

మానవుని ప్రవర్తనను తీర్చి దిద్దగల విద్యకు, ఏదో వృత్తిలో ప్రావీణ్యాన్నివ్వగల విద్యకు తేడా వున్నదని, మొదటిరకం విద్యను మనం మన యువతీ యువకులకు బోధించవలసి వున్నదని ఆయన చెప్పారు.

డాక్టర్ రాధాకృష్ణన్ తమ ప్రవంగంలో ఇంకా ఇలాగన్నారు:

"మానవుడు సాధించిన మహా విజయాలను చూసి మన మానందించాలి. మానవాత్మ నక్షత్రాల నధిగమించి, ప్రకృతి రహస్యాలను భేదించగలుగుతున్నందుకు మన మెంతో గర్వించాలి.

అయితే, శాస్త్రవిజ్ఞాన పరిణామాలను మన మెంతగా అభిలషిస్తున్నామో, అంతగానూ ద్వేషిస్తున్నాము. వాటికోసం ఒకప్రక్క ప్రయత్నిస్తూనే, వాటివల్ల నాశనమవుతామేమో అని భయపడుతున్నాము. ఇదే నేడు మనల నెదుర్కొంటున్న సమస్య. గత యుద్ధకాలంలో విధ్వంసకరమైన మహాస్త్రం మాసవునికి లభించింది. వైజ్ఞానిక పరిశోధన బలానికి సాధనగా ఉపకరిస్తున్నది.

మన మీ రోజున ఒక మహాగాధవుతుంటన నిలచి వున్నాము రెండు అగ్రరాజ్యాలు, ఇంకా ఇతర రాజ్యాలు అణ్వస్త్రాలను తయారు చేస్తున్నాయి. ఇవి ఒకదాని నొకటి నాశనం చేస్తామని బెదరించుకుంటున్నాయి. ఎక్కడ చూసినా యుద్ధ ప్రలాపాలే వినబడుతున్నాయి. ఇప్పుడు మనకు లోపంగా కనబడుతున్న దేమిటి? ఈ చిన్న ప్రశ్నకు సమాధానం కూడా మనకు దొరకడంలేదు."

మన సమస్యలలో చాలా వాటికి ముఖ్య కారణం మనం వెనుకబడి వుండడమేనని డాక్టర్ రాధాకృష్ణన్ అన్నారు. దేశాభివృద్ధికి ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని, అయితే ఇది ఒక్క ప్రభుత్వమే చేయదగిన పని కాదని, యూనివర్శిటీలుకూడా సుదూరుకు వచ్చి, ఇంజినీరింగ్, వ్యవసాయం మొదలైన వాటిలో పట్టభద్రులను తయారుచేసి వెనుకబడిన తనాన్ని నిర్మూలించాలని ఆయన చెప్పారు.

"అప్పుడే మన జీవనప్రమాణం పెరుగుతుంది. అయితే, సాంకేతికంగా నాగరికులైనంత మాత్రాన చాలదు మానవుడు మానవత్వాన్ని పెంపొందించుకొనడమే నిజమైన నాగరికత. ఇది కూడా యూనివర్శిటీలు చేయవలసిన పనే" అని శ్రీ రాధాకృష్ణన్ వివరించారు.

పత్రికలలో ఎం. ఎల్. ఏ. ల ప్రసంగాలు

స్పీకరు మాటలకు శ్రీ వావిలాల అభ్యంతరం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాదు, ఆగస్టు 2—హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్, హైదరాబాదుజిల్లా మునిసిపాలిటీలు (ఆంధ్రప్రదేశ్) నవరణ బిల్లుపై అసెంబ్లీలో జరిగిన చర్చలో నేడు పాల్గొన్న శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య తన ప్రవంగానికి పత్రికలలో తగిన స్థానం లభించగలదని స్పీకరు అన్న మాటకు అభ్యంతరం తెలిపారు.

స్పీకరు స్థానంలో ఆ సమయంలో శ్రీమతి టి. లక్ష్మీకాంతమ్మ వున్నారు.

"స్పీకరు ఈ ముక్కలు నిజంగానే అన్నారో, లేక పూరికే ఫలానా అన్నారో తెలుసుకో గోరుతున్నాను. నేను స్పీకరుపట్ల ఎన్నడూ అసమ్మతి తెలుపలేదు కాని, ఆ మాటలు మీరు నిజంగానే అన్నట్లయితే నేను అసమ్మతి తెలిపి, వాకౌట్ చేస్తాను" అని శ్రీ వావిలాల అన్నారు.

దీనికి సమాధానమిస్తూ శ్రీమతి లక్ష్మీకాంతమ్మ తాన న్నదానిలో దురుద్దేశాయాలకి తావిచ్చే దేమీ లేదని, పత్రికలలో ప్రముఖంగా కనిపించాలను కొనడంలో దే సబబేమీ లేదని అన్నారు ముఖ్యమంత్రికూడా స్పీకరన్నమాటలలో దురుద్దేశ మేమీ లేదని చెప్పారు. ఆ తర్వాత చర్చ కొనసాగింది.

శాసనసభ్యుల పట్ల అనుచిత ప్రవర్తన

బాధ్యులపై తగిన చర్యలకు అసెంబ్లీలో మంత్రి హామీ

హైదరాబాద్, ఆగస్టు 2 — ఆంధ్రప్రదేశ్ లా కమిషన్ ప్రారంభోత్సవ సందర్భంలో నిన్న శాసన సభ్యులపట్ల అగౌరవంగా ప్రవర్తించిన ఉద్యోగులపై తగిన చర్యలు తీసుకొంటామని న్యాయశాఖమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి అసెంబ్లీ సభ్యులకు నేడు హామీ నిచ్చారు.

ప్రారంభోత్సవ సభకు వెళ్ళిన శాసన సభ్యులను "ఉన్నతాధికారుల" కు ప్రత్యేకించిన ద్వారం నుంచి ప్రవేశించనివ్వలేదని, సభ్యులను అధికారుల వెనుకసీట్లలో కూర్చోబెట్టారని ప్రతిపక్ష ఉప నాయకుడు శ్రీ జి. యెల్లమందారెడ్డి చేసిన ఫిర్యాదును ప్రస్తావించి శ్రీ బ్రహ్మానందరెడ్డి పై విధంగా తెలిపారు.

ఈ ఉదంతానికి మంత్రి తన విచారాన్ని వ్యక్తపరిచారు.

శ్రీ పెద్దిభొట్ల వీరయ్య అస్తమయం

విజయవాడ, ఆగస్టు 2—ప్రముఖ న్యాయవాది, దేశభక్తుడు శ్రీ పెద్దిభొట్ల వీరయ్యగారు 83 వ ఏట తమ స్వగృహంలో నేడు దివంగతులైనారు. ఆయన చిరకాలంగా కాంగ్రెసువాది. భారత స్వాతంత్ర్యోద్యమంలో శ్రీ వీరయ్యగారు ప్రముఖపాత్ర నిర్వహించారు.

న్యూఢిల్లీలో మొన్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పబ్లిక్ సంస్థల ప్రతినిధుల సమావేశానికి వచ్చిన, గృహ నిర్మాణ శాఖామంత్రి శ్రీ గోపాలరెడ్డి ప్రారంభోత్సవం చేసినప్పటి దృశ్యం

తెలంగాణా కౌలుదారీ చట్టం పునరుద్ధరణ

అసెంబ్లీ చర్చవివరాలు

హైదరాబాద్, ఆగస్టు 2—తెలంగాణా కౌలుదారీ, భూకమతాల చట్టం పునరుద్ధరణ బిల్లును అసెంబ్లీ ఆమోదాన్ని పొందినట్టు "ఆంధ్రజ్యోతి" నిన్ననే ప్రకటించింది. వివరాలను దిగువ పొందుపరుస్తున్నాము.

—ఎడిటర్.

తెలంగాణా కౌలుదారీ, భూకమతాల చట్టం పునరుద్ధరణ బిల్లును ఉపముఖ్యమంత్రి శ్రీ కె. వి. రంగారెడ్డి అసెంబ్లీలో ప్రవేశపెడుతూ రాజ్యాంగరీత్యా ఈ బిల్లు చెల్లనేరదని హైకోర్టు తీర్పు ఇచ్చిందని, తర్వాత రాష్ట్రప్రభుత్వం ఆర్డినెన్స్ జారీచేసిందని, దీనిని చట్టబద్ధం చేయడమే ఈ బిల్లు ఉద్దేశమని చెప్పారు.

ఇందులో సహకార వ్యవసాయ బచ్చికం మాత్రమేనని, నిర్బంధం లేదని ఆయన చెప్పారు. ఆంధ్రప్రదేశ్ మొత్తానికి సమైక్య కౌలుదారీ బిల్లును ఆమోదించగానే ఈ బిల్లుకావు పరిమితి ముగుస్తుందని ఆయన అన్నారు.

ఈ బిల్లు చెల్లనేరదని హైకోర్టు తీర్పు ఇచ్చిన తర్వాత జరిగిన అన్యాక్రాంతాలకు ఈ బిల్లు వర్తించదని ఆయన సభకు హామీ ఇచ్చారు.

ఈ బిల్లులో సహకార వ్యవసాయాన్ని గురించిన నిబంధనను తొలగించాలని స్వతంత్ర పార్టీ సభ్యుడు శ్రీ పి. రాజగోపాలనాయుడు ప్రతిపాదించిన సవరణకు సభ మూజువాణీ ఓటుతో తోసివుచ్చింది. ఈ నిబంధనవల్ల సహకార వ్యవసాయంలో పాల్గొనవలసిందిగా ప్రజలపై వత్తిడి తీసుకొనివస్తారని శ్రీ రాజగోపాలనాయుడు చెప్పారు.

కమ్యూనిస్టులు సభ్యులు శ్రీయుతులు కె. ఎల్. నరసింహారావు, ఎస్. వి. కె. ప్రసాద్, జె. ఆనందరావు, స్వతంత్ర సభ్యుడు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యలు ఈ బిల్లును పూర్తిగా అమలు జరపాలని కోరారు.

ప్రస్తుతం ఆంధ్రలో అమలులోవున్న మురికివాడల నిర్మూలన చట్టాన్ని తెలంగాణా ప్రాంతానికి విస్తరింపచేసే బిల్లును మునిసిపాలిటీల శాఖామంత్రి శ్రీ ఎం. నరసింగరావు ప్రవేశపెట్టారు.

ఈ బిల్లులో జాప్యం జరిగితే రాష్ట్రశ్రేయస్సుకు భంగకరమని, మురికివాడల బాగుచేతకు కేంద్రమంచి నిధులు లభించగలవని రాష్ట్రప్రభుత్వం భావిస్తున్నదని మంత్రి చెప్పారు.

ఈ బిల్లు ప్రతులను సభ్యులకు సకాలంలో అందలేకపోయినందుకు కారణాలను ప్రతిపాదించలేక పోయారు. ఈ బిల్లును నాయుడా వేయాలని శ్రీయుతులు రాజగోపాలనాయుడు, వావిలాల గోపాలకృష్ణయ్యలు కోరారు.

హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్, జిల్లా మునిసిపాలిటీల చట్టం సవరణ బిల్లును కూడా మునిసిపాలిటీల శాఖ మంత్రి శ్రీ ఎం. నరసింగరావు ప్రవేశ పెడుతూ ఈ బిల్లువల్ల తెలంగాణా ప్రాంతంలో గేటుపన్ను రద్దు కాగలదని చెప్పారు. ప్రస్తుతం ఆంధ్ర ప్రాంతంలో గేటుపన్ను లేదు

ఈ బిల్లువల్ల మునిసిపాలిటీలకు వచ్చే నష్టాన్ని తక్కువ చేయడానికి ప్రభుత్వం గ్రాంటులు ఇస్తుందని ఆయన అన్నారు. గ్రాంట్ల మొత్తం మునిసిపాలిటీలకు గడచిన మూడు సంవత్సరాలనుంచి వచ్చే సరాసరి ఆదాయానికి సమానమని ఆయన అన్నారు

శ్రీయుతులు రాజగోపాలనాయుడు, బి. ఎల్లారెడ్డి, శ్రీమతి అమ్మసరాజాగారాలు అక్కాయి పన్నునుకూడా తొలగించవలసిందిగా సూచించారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ఏర్పడినతర్వాత తెలంగాణాకు వర్తించవలసిన మంచిచట్టం ఇది ఒక్కటేనని అన్నారు

ఆక్రాయి పన్నును రద్దుచేయడాన్ని సిద్ధాంత రీత్యా ప్రభుత్వం ఇష్టపడుతుందని అయితే మునిసిపాలిటీలు స్వయం ప్రతిపత్తిగల సంస్థలు కాబట్టి ప్రభుత్వం ఈ విషయంలో వాటికి సలహా మాత్రమే ఇవ్వగలదని మంత్రి చర్చకు సమాధాన మిచ్చారు.

ఈ బిల్లులో మూడవ సూత్రాన్ని శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య వ్యతిరేకించగా దానిపై ఓటింగ్ జరిపారు. ఈ ఓటింగులో ప్రభుత్వానికి అనుకూలంగా 38, వ్యతిరేకంగా ఒక ఓటు వచ్చాయి. 12 మంది కమ్యూనిస్టు సభ్యులు తటస్థంగా వున్నారు.

ఈ బిల్లులోని మిగతా భాగాన్ని సభ మూజువాణీ ఓటుతో ఆమోదించింది.

నరసాపురంవద్ద వశిష్ఠపై వంతెన

ప్రతిపాదన ప్రభుత్వ పరిశీలనలో కలదని అసెంబ్లీలో మంత్రి శ్రీ అల్లూరి వెల్లడి

హైదరాబాద్, ఆగస్టు 2—

వశిష్ఠనదిపై నరసాపురంవద్ద ఒకవంతెన నిర్మించే ప్రతిపాదనను రాష్ట్ర ప్రభుత్వం పరిశీలిస్తున్నదని పబ్లిక్‌వర్క్సు మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు నేడు అసెంబ్లీలో వెల్లడిచేశారు.

శ్రీ ఎ. వెంకటరామరాజు అడిగిన ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ ఆయన, ఈవంతెన నిర్మాణానికి 15 నుంచి 20 లక్షల రూపాయలు ఖర్చు కాగలదని తెలియజేశారు.

ఈ వంతెన నిర్మాణానికి కావలసినదనాన్ని ప్రజలు ప్రభుత్వానికి ఋణంగా ఇవ్వాలని తాను సూచించానని ఆయన అన్నారు. ప్రజలు ఆ విధంగా ధనాన్ని ఇస్తే ఆ వంతెన నిర్మాణం ప్రారంభమౌతుందని కూడా ఆయన చెప్పారు

నిజామాబాద్‌లో కలరా వ్యాధి

గత మూడు నెలలలోను నిజామాబాద్ జిల్లాలో కలరావ్యాధివల్ల 60 మంది చనిపోయారని ఆరోగ్య శాఖామంత్రి తెలియజేశారు.

శ్రీ పి. హెచ్. రాజేశ్వరరావు అడిగిన ఒక స్వల్పవ్యవధి ప్రశ్నకు సమాధానమిస్తూ ఆయన మొత్తం 274 మందికి ఈ వ్యాధి సోకిందని చెప్పారు.

రెండు లక్షల 20 వేల మందికి కలరా ఇంజక్షన్‌లు ఇవ్వడం జరిగిందని కూడా ఆయన చెప్పారు.

విజయవాడ మునిసిపల్ ప్రాంతంలో రింగ్‌రోడ్ నిర్మించడానికి ప్రభుత్వం అనుమతించలేదని శ్రీ పేట బావయ్య అడిగిన ఒక ప్రశ్నకు సమాధానంగా మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ మంత్రి తెలియజేశారు.

ఇంజనీరింగ్ శాఖ కొన్ని సూపర్సీడింగ్ సెలకొల్పిందని, రింగ్‌రోడ్‌లోని కొంత భాగం మునిసిపల్ సరిహద్దులకు అవతలగా వున్నదని కూడా ఆయన చెప్పారు.

ఈ ప్రతిపాదన చాలకాలంగా వుందని శ్రీ బావయ్య అన్నారు. అంతట స్పీకరు తాను చైర్మన్‌గా వున్నప్పుడు రింగ్‌రోడ్ నిర్మించాలని 1953 లో ప్రతిపాదించబడిందని అన్నారు.

విస్తృతమైన సహకార వంతెన చట్టం ఇంకా రూపొందించబడుతున్నదని, పూర్తి అయిన వెంటనే దానిని అసెంబ్లీలో ప్రవేశపెడతామని సహకారమంత్రి ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ తెలియజేశారు.

1959 సంవత్సరం వరదలవల్ల సభ్రమ గోదావరి జిల్లాకు చెందిన ఎనిమిది తాలూకాలలో ఒక లక్ష 61 వేల ఎకరాల వరి పంట దెబ్బతిందని, వీరికి సుమారు పది లక్షల రూపాయలవరకు శిస్తు మినహాయింపు చేయడం జరిగిందని ఉప ముఖ్యమంత్రి శ్రీ కె. వి. రంగారెడ్డి శ్రీ వి. కోదండరామయ్య అడిగిన ప్రశ్నకు సమాధానంగా తెల్పారు.

అవినీతి ఆరోపణలపై కృష్ణాజిల్లాలోని ఒక సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌ను, ఒక సబ్ ఇన్‌స్పెక్టర్‌ను సస్పెండ్ చేయడం జరిగిందని శ్రీ పి. బాకయ్య అడిగిన ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ ముఖ్యమంత్రి తెలియజేశారు.

ఇండియన్ బ్యాంకి ఏజెంటుకు వీడ్కోలు

విజయవాడలో సభ

విజయవాడ, ఆగస్టు 2—విజయవాడలో ఇండియన్ బ్యాంకి లిమిటెడ్ ఏజెంటుగా పనిచేస్తున్న శ్రీ జి. సుబ్రహ్మణ్యశాస్త్రికి బల్గారి బదిలీ అయిన సందర్భంలో స్థానిక శ్రీనివాస మహల్ ప్రొప్రయిటర్స్ పి. శ్రీనివాసరావ్ అండ్ సన్స్ వారు నేటి సాయంకాలం శ్రీనివాస్ మహల్‌లో వీడ్కోలు విందు చేశారు. ఆదేవసయంలో రాజమండ్రీనుంచి విజయవాడకు బదిలీ అయిన ఇండియన్ బ్యాంకి ఏజెంటు శ్రీ కె. పార్థసారథికి స్వాగత మిచ్చారు.

వి. దు తర్వాత శ్రీ జె. నారాయణరావు ప్రసంగిస్తూ శ్రీ సుబ్రహ్మణ్యశాస్త్రి విజయవాడలోని వర్తకులకు చేసిన సహాయానికి కృతజ్ఞత తెలిపారు. శ్రీ శాస్త్రి స్థానే కృష్ణా మండలవాసి అయిన శ్రీ పార్థసారథి నియమితులు కావడం ముదావహమన్నారు.

శ్రీ సుబ్రహ్మణ్యశాస్త్రి, శ్రీ పార్థసారథి గార్లు తమకు జరిగిన సన్మానానికి ఉచితరీతిని కృతజ్ఞత తెలిపారు.

విందుకు అనేకమంది పురప్రముఖులు, ప్రముఖ వ్యాపారస్థులు హాజరైనారు.

బొంబాయి రాష్ట్రంలో రత్నగిరి, కొలాబా సతారా, జిల్లాలలో పురుషులకంటే స్త్రీలు అధికంగా ఉన్నారని 1961 జనాభాలెక్కలవలన తెలిసింది.

కాంగ్రెస్ కేంద్ర ఎన్నికల సంఘం

ఓడిపోయిన స్థానాలకు అభ్యర్థుల నిర్ణయం వాయిదా

న్యూఢిల్లీ, ఆగస్టు 2—లోగడ జరిగిన సార్వత్రిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఓడిపోయిన నియోజకవర్గాలలో ఈసారి నిలబడనున్న అభ్యర్థుల జాబితాలను పరిశీలించే కార్యక్రమాన్ని కేంద్ర ఎన్నికల సంఘం ఆగస్టు 26 వ తేదీవరకు వాయిదా వేసింది.

కాంగ్రెస్ కేంద్ర ఎన్నికలసంఘం తిరిగి ఆగస్టు 26 వ తేదీన సమావేశమై ఓడిపోయిన స్థానాలలో ఈ సారి నిలబడే అభ్యర్థుల జాబితాలను రాష్ట్రాలవారీగా పరిశీలిస్తుంది. మొత్తం దేశంలో ఇటువంటి స్థానాలు దాదాపు 900 వరకు వుంటాయి

ఎన్నికలసంఘం ఈ వేళ కొందరు సీనియర్ సభ్యులు హాజరు కానందున ఆ జాబితాలను పరిశీలించలేక పోయింది. అదీగాక ఇంతవరకు ఆంధ్ర, మధ్యప్రదేశ్, పశ్చిమ బెంగాల్ మాత్రమే తమ అభ్యర్థుల జాబితాలను అందచేశాయి.

ఈ వేళ 90 నిమిషాల పాటు జరిగిన సమావేశంలో, అన్ని ప్రదేశ్ కాంగ్రెస్ సంఘాలు వచ్చే ఎన్నికలలో తాము నిలబడుతున్న అభ్యర్థుల జాబితాలను ఆగస్టు 31 వ తేదీ లోపల కేంద్ర సంఘానికి అందచేయవలెనన్న నిర్ణయానికి కట్టుబడి వుండాలని తీర్మానించారు.

నేటి సమావేశానికి హాజరైన వారిలో శ్రీయుతులు నెహ్రూ, సంజీవరెడ్డి, జగజ్జీవన్ రాం, లాల్ బహదూర్‌శాస్త్రి, పాటిల్, నిజలింగప్ప, శ్రీమతి ఇందిరాగాంధి ప్రభృతులున్నారు.

శ్రీ మూర్తీ దేశాయి ప్రత్యేక ఆహ్వానంపై చర్చలలో పాల్గొన్నారు.

సంగీత విద్వాన్ శ్రీ వి. బలరామయ్య కాలధర్మం

విజయవాడ, ఆగస్టు 2—సంగీతవిద్వాన్ లయబ్రహ్మ, గానప్రవీణ శ్రీ వారణాసి బలరామయ్యశాస్త్రిగారుతమ 76 వ ఏట వదాలినోనితమస్వగృహంలో కాలధర్మంచెందారు. ఆయన శ్రీ గరికపర్తి కోటయ్యదేవర వారి శిష్యుడు. శ్రీ బలరామయ్యగారు ఇండియాలోనే గాక రంగూన్‌లో కూడా పనాంచిన జర్నారు.

వజాలిలో శ్రీ జగన్నాథ భక్త నిధ్యర్థం యిక సమాజం స్థాపించి 60 సంవత్సరాల నుంచి త్యాగరాజ ఉత్సవాలను జరిపించారు ఆయనకు భార్య ముగ్గురు కుమార్తెలు వున్నారు

విజయవాడ ప్రభుత్వ కళాశాల విద్యార్థి సంఘం ఎన్నికలు

విజయవాడ, ఆగస్టు 2—స్థానిక ప్రభుత్వ కళాశాలలో నేడు విద్యార్థి యూనియన్ ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికలలో అధ్యక్షులుగా శ్రీ కె. వి. నరసింహారావు, కార్యదర్శిగా కుమారి శాంతిప్రాన్సిస్‌లు ఎన్నికైనారు.

యూనివర్శిటీలలో ఉన్నత విద్యాకేంద్రాలు

కనీసం ఇరవై స్థాపించాలని గ్రాంట్స్ కమిషన్ నిర్ణయం

న్యూఢిల్లీ, ఆగస్టు 2—

కొన్ని నిర్ణీత విషయాలలో ఉన్నత విద్యాబోధనకు కనీసం ఇరవై కేంద్రాలను వివిధ విశ్వవిద్యాలయాలలో నెలకొల్పడానికి యూనివర్శిటీ గ్రాంట్స్ కమిషన్ నిర్ణయించింది

బోధించవలసిన విద్యా విషయాలను మంచి కష్టంగా పరిశీలించడానికి, విద్యాబోధన కేంద్రాలకు సంబంధించిన అన్ని విషయాలను పరిశీలించడానికి కమిషన్‌లో సభ్యుడైన శ్రీ ఎ. ఆర్. వాడియా అధ్యక్షతను ఏడుగురు సభ్యులతో ఒక నిపుణుల కమిటీని కమిషన్ నియమించింది.

ఈ కమిటీలో కలకత్తా యూనివర్శిటీకి చెందిన ప్రొఫెసర్ ఎన్. కె. మైత్రా, ఢిల్లీ యూనివర్శిటీకి చెందిన ప్రొఫెసర్ టి. ఆర్. శేషాద్రికూడా వున్నారు.

ఉన్నత విద్యాబోధనకు ఇన్ని కేంద్రాలను స్థాపించడానికి మూడుకోట్ల రూపాయలకు తక్కువ కాకుండా ఖర్చు కాగలదని తెలుస్తున్నది. వీటిని స్థాపించాలనే నిర్ణయం గత మాసంలో జరిగిన కమిషన్ సమావేశంలో గైకొన్నట్లు కూడా తెలుస్తున్నది

సంస్కృతీ వికాసం

ప్రాముఖ్యం గూర్చి డాక్టర్ బి. గోపాలరెడ్డి ప్రసంగం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

గూడూరు, ఆగస్టు 3— "సంస్కృత భాష అన్ని భాషలకు మూలం. పాండిత్య సంపాదనకు సంస్కృత పఠనం అత్యవసరం. మన సంస్కృతి వికాసానికి కూడా ఆ భాష ముఖ్యం" అంటూ ఇటీవల కొత్త పాలెం కాళిదాస సాంఘిక సంక్షేమ నిమ్నజాతి బాలుర వసతిగృహ ప్రారంభోత్సవంలో మాట్లాడుతూ కేంద్ర వ్రణాళికా మంత్రి డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డిగారు ఉద్బోధించారు.

గూడూరు పట్టణానికి 18 మైళ్ల దూరంలో గల కొత్తపాలెం గ్రామంలో, ఓరియంటల్ హైస్కూలు కరెస్పాండెంటు, హాస్టలు కమిటీ అధ్యక్షులు శ్రీ పెనుబోలు రామశేషారెడ్డి తల్లి కీర్తమ్మగారు రు. 15,000 లు ఖర్చు విరాళంతో నిర్మించిన "కాళిదాస సాంఘిక సంక్షేమ నిమ్నజాతి బాలురవసతి గృహ నూతన భవనాలను కేంద్ర గృహ వ్రణాళిక శాఖామంత్రి డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి గారు ఇటీవల ప్రారంభోత్సవం చేశారు.

ఈ సందర్భంలో మాట్లాడుతూ శ్రీ గోపాలరెడ్డిగారు యిలా అన్నారు:

"మన జిల్లాలో వున్న ఓరియంటల్ హైస్కూళ్ళు రెండింటిలో ఇది ఒకటి ఇక్కడ రాజు పాళెంలో అనేకమంది అభిమానమైన సంస్కృత భాషను చదివి ఉత్తీర్ణులు కావడం కడు సంతోషించదగినది. ముఖ్యంగా ఒక మహమ్మదీయవిద్యార్థి "రాజు పాళెం" సంస్కృత ఉన్నత పాఠశాలలో యస్. యస్. యల్. సి. పరీక్ష ప్యాసయ్యాడని విని చాలా సంతోషించాను. వారు ఏమతానికి చెందినా అందరు సంస్కృత భాషను ఎక్కువగా చదవవలసిన అవశ్యకత వుంది. ఆదికవులు వ్యాస, వాల్మీకులు తర్వాత కాళిదాసు సంస్కృతరంగులో విహారం చేస్తున్నారు. కాళిదాసు మహాకవి పేరును ఈ హాస్టలుకు పెట్టడం గొప్ప విషయం. కాళిదాసు రచించిన కావ్యాలు అమర స్థానాన్ని పొందినవి. ఆ గ్రంథాలను రసజ్ఞులు పఠించి, అనుభవించి, అనందించాలి. అవి సౌందర్య కమలములు. అవి ఒక మహాకవి ప్రసాదించి పోయిన దివ్యాను భూతులు.

కాశ్మీరునుంచి, ఉడిపి క్షేత్రాలవరకు, కాళిదాసు కావ్యాలు పాఠ్యగ్రంథాలు చెప్తున్నారు. ప్రాచీన సాహిత్యంలో దేశానికంతటికీ చెందిన కవిశేఖరుడు కాళిదాసు. ఉజ్జయినికి నేను వెళ్ళినప్పుడు, మేఘసందేశంలో గ్రానిన పుట్టలూడు, భోజరాజు మందిరాలు, తదితరములైనవి అన్ని చూశాను. రోజు మాత్రమే అక్కడ వుండి చూసి ఆనందించగలిగాను. 1500 సంవత్సరాల క్రితం ఆ నదీతీరంలో, ఆ పర్వతాలమధ్య నివసించిన మహానుభావుడు ప్రపంచ కవులలో ముఖ్యుడు. ఆయన పేరుతో నిమ్న జాతి స్కూలు పెట్టుకొనడం గొప్ప విషయం. అలాగే ఇక్కడవున్న సంస్కృత ఉన్నత పాఠశాలలో చదివి కొందరు కవులైతే ఈ స్కూలు చరితార్థం కాగలదు.

"సంస్కృత భాష అన్ని భాషలకు మూలం. నన్నయకు ముందు వెయ్యి సంవత్సరాలకు పూర్వమే వేదాంతం, సంగీతం, అర్థశాస్త్రం, జ్యోతిష శాస్త్రం, సంస్కృతంలోనే వున్నవి. మున్సిపల్ సంస్థలవారు కూడా ఓరియంటల్ హైస్కూళ్ళు స్థాపిస్తే బాగుంటుంది. సంస్కృత ప్రాధాన్యత వల్ల ప్రజలకు ఉత్సాహం కల్గించేటట్టు జిల్లా పరిషత్తు మొదలు, మంత్రుల వరకు బోధ్యం కల్గించుకొని కృషి చేయాలి. ప్రాచీనుల వైభవం అంతా ఈ దేవభాష వైననే ఆధారపడి వుంది. మన సంస్కృతి స్వరూపం తెలియాలన్నా, భాషా పాండిత్యం సంపాదించాలన్నా సంస్కృతం అత్యవసరం."

వనతి గృహ దాత శ్రీ పెనుబోలు రామశేషారెడ్డి, వసతిగృహ నిర్వాహకులు శ్రీ నేదురుమల్లి బాలకృష్ణారెడ్డి (నా కాడు హాస్టలు సంస్థాపకులు, నిర్వాహకులు) గార్ల సేవను ఆయన ప్రశంసించారు.

ప్రారంభోత్సవ మహాసభకు జిల్లా పరిషత్తు వైస్ చైర్మన్ శ్రీ నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డి అధ్యక్షత వహించారు. శ్రీయుతులు రేబాల లక్ష్మీనరసారెడ్డి (ప్రొక్లమేంటు సభ్యులు), నేదురుమల్లి బాలకృష్ణారెడ్డిగార్లు మాట్లాడారు.

అంతకుపూర్వం కాళిదాస సాంఘిక సంక్షేమ నిమ్నజాతి బాలుర హాస్టలు కమిటీ అధ్యక్షులు శ్రీ పెనుబోలు రామశేషారెడ్డి మంత్రిగారికి స్వాగతపత్రం సమర్పించారు. సంస్కృత ఉన్నత పాఠశాల భవన విస్తరణకు, ఉపాధ్యాయ గృహ కాలనీ నిర్మాణానికి ప్రభుత్వ సహాయాన్ని కోరారు. సంస్కృత ఉన్నత పాఠశాలను ఉన్నత వెకంతరీ పాఠశాలగా అభివృద్ధి చేయాలని కోరారు.

పంచాయతీ అధ్యక్షులు శ్రీ పెనుబోలు వెంకట్రాయుడురెడ్డి రైతుల, గ్రామస్థుల సాదక బాధకాలను వివరిస్తూ వినతిపత్రం ఒకటి అందజేశారు.

విద్యార్థి సంఘం తరపున శ్రీ టి. మస్తానయ్య. స్కూలుకమిటీ తరపున సంస్కృత పండితులు శ్రీ సముద్రాల లక్ష్మయ్యగార్లు స్వాగత పద్యరత్నావళిని సంస్కృతంలో గానం చేశారు.

వసతిగృహ కార్యదర్శి శ్రీయస్. వెంకట కృష్ణారెడ్డి నివేదికను చదివారు.

హైస్కూలు హెడ్మాస్టరు శ్రీ డి. కామయ్య వందన సమర్పణతో ప్రారంభోత్సవ మహాసభ సమాప్తమయింది.

కృష్ణలంక ప్రజలకు పౌర సౌకర్యాలు

స్థానిక పాలనశాఖ మంత్రివద్దకు రాయబారం

విజయవాడ, ఆగస్టు 2— కృష్ణలంకకు ప్రతి సంవత్సరం కృష్ణ వరదలవల్ల సంభవిస్తున్న విపరీతమైన కష్ట, నష్టాలను గురించి ముఖ్యంగా ఈ సంవత్సరం వరదలవల్ల కృష్ణలంకలో 40,000 మంది ప్రజలు పడుతున్న బాధల గురించి కృష్ణలంక అభివృద్ధి కార్యాచరణ సంఘం తరపున శ్రీయుతులు ఊటుకూరి నరసింహారావు, చల్లపల్లి అప్పారావు, యర్రనపూడి రామబ్రహ్మంగార్లు నిన్న స్థానిక స్వపరిపాలనశాఖ మంత్రి శ్రీ మందుముల నరసింగరావుగారివద్దకు రాయబారముగావెళ్ళి పరిస్థితులన్నీ వివరిస్తూ వినతి పత్రాన్ని సమర్పించారు.

రాయబారవర్గం తమ వినతి పత్రంలో కృష్ణలంకనుంచి ప్రతి సంవత్సరం విజయవాడ మున్సిపాలిటీకి 75 వేల రూపాయలు పన్నులు కడుతున్నా, పౌరజీవితానవర సౌకర్యాలకు ప్రజలుదూరమై దుర్భర జీవితం గడపవలసివస్తున్నారని, కృష్ణలంకను టౌను ప్లానింగులో చేర్చక పోవటంవల్ల మున్సిపాలిటీ పన్నులు వసూలు చేస్తున్నదే కాని, పౌరకార్యాలు కలుగజేయు లేకపోతున్నదని, పది సంవత్సరాలక్రితం కృష్ణలంక ప్రజలను కృష్ణ వరదలనుంచి కాపాడుటకు మున్సిపాలిటీకి ప్రభుత్వం ఎనిమిది లక్షల రూపాయలు అప్పుగా ఇస్తామన్నా, ఇప్పటి వరకూ తీసుకొన నందువల్ల ప్రజలు పలు యాతనలు పడుతున్నారని, ప్రభుత్వం వెంటనే కృష్ణలంకను టౌను ప్లానింగులో చేర్చి, లోగడ మున్సిపాలిటీకి అప్పుగా ఇస్తామన్న 8 లక్షల రూపాయలు తక్షణం అప్పుగానో లేక మరో విధంగానో ఇచ్చి సత్వరం సిమెంటు కాంక్రీటుతో కరకట్ట ఏర్పరచవలసినదిగా కోరారు.

మంత్రి రాయబారవర్

విశాఖపట్నానికి రెండు అసెంబ్లీ స్థానాలు

కేటాయించాలని పట్టణ ప్రజాపార్టీ అభ్యర్థన

విశాఖపట్నం, ఆగస్టు 3—రానున్న అసెంబ్లీ ఎన్నికలలో విశాఖపట్నానికి రెండు స్థానాలను కేటాయించాలని ఇటీవల జరిగిన పట్టణ ప్రజాపార్టీ కార్యవర్గ సమావేశంలో ఒక తీర్మానం చేశారు.

విశాఖపట్నం రేపు అభివృద్ధి చాలా మందకొడితనంగా వున్నదని, రేపు అభివృద్ధికి ద్వితీయ ప్రణాళికలో 10.6 కోట్ల రూపాయలు కేటాయించగా ఇంకా 5.7 కోట్ల రూపాయలు ఖర్చుచేయబడకుండా అలాగే పడివున్నాయని, పరిపాలన, సాంకేతిక రంగాలలో అభివృద్ధికి తగిన చర్యలు తీసుకోవాలని ఒక తీర్మానం చేశారు.

పేద, మధ్యతరగతి కుటుంబాల జీవన వ్యయాన్ని తగ్గించడానికి ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని మరొక తీర్మానం కూడా చేశారు.

విశాఖపట్నం జనాభా పెరుగుతున్నందున, తగిన ఆరోగ్యసౌకర్యాల దృష్ట్యా నీటి సరఫరా పథకంతోపాటు భూగర్భ ముడుగునీటి పారుదల పథకానికి కూడా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గ్రాంటులు మంజూరు చేయాలని ఈ సమావేశంలో కోరారు.

1959-60 సంవత్సరంలో అమలులో వున్న పన్నులనే అమలుజరపాలని మునిసిపాలిటీని కోరుతూ మరొక తీర్మానం చేశారు

నెలకు మూడువందల రూపాయలు అంతకులోపు జీతాలు వచ్చేవారికి కూడా ప్రభుత్వ ఆస్పత్రులలో ఉచిత వైద్య చికిత్సను విస్తరింప చేయాలని ఈ సమావేశం కోరింది.

పాఠ్య గ్రంథాల సంపకం ప్రస్తుతం తృప్తికరంగాలేదని, ఈ అసౌకర్యాన్ని తొలగించడానికి ప్రభుత్వం తగినచర్యలు తీసుకోవాలని, బిచ్చగాళ్ళ చట్టాన్ని విశాఖపట్నానికి కూడా విస్తరింప చేయాలని కూడా ఈ సమావేశంలో తీర్మానాలు చేశారు.

ఇనిమెట్ల గ్రామంలో రోడ్డు

శ్రమదానంతో నిర్మాణం

ఇనిమెట్ల, ఆగస్టు 3 — సత్తెనపల్లి తాలూకా రాజుపాలెం బ్లాక్ పంచాయతీ సమితిలోని ఇనిమెట్ల గ్రామములోని స్థానిక యువజనసంఘమువారిచే నిర్మించబడిన రోడ్డుకు రాజుపాలెం బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసర్ శ్రీ వ్యాసకుమార్‌గారు ఇటీవల ప్రారంభోత్సవం చేశారు.

ఈ సందర్భంలో జరిగిన బహిరంగ సభకు ఇనిమెట్ల గ్రామపంచాయతీబోర్డు అధ్యక్షులు శ్రీ కొంకుంట జగన్నాథరావుగారు అధ్యక్షత వహించారు.

వి. డి. ఓ శ్రీ వ్యాసకుమార్ మాట్లాడుతూ అభివృద్ధి కార్యక్రమాలు గ్రామీణులు సహకరిస్తే, విజయవంతంగా అమలు జరుపవచ్చునని అందుకు ఉదాహరణగా ఇనిమెట్ల గ్రామయువకులు నిర్మించిన ఈ రోడ్డు తార్కాణమని అన్నారు.

యస్. యి. ఓ శ్రీ జాతిరెడ్డి యువకులు గ్రామ తగవులలో పాల్గొనక ఐక్యంగావుండి గ్రామఅభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొనాలని, ప్రభుత్వం గ్రాంటులను ఉపయోగించుకొని శ్రమదానంద్వారాను, విరాళాలద్వారాను అభివృద్ధి కార్యక్రమాలను నెరవేర్చుకోవాలని వుద్బోధించారు.

తరువాత రాజుపాలెం పంచాయతీసమితి ఉపాధ్యక్షులు శ్రీ అల్లంశెట్టి విశ్వేశ్వరరావు పంచాయతీసమితి సాధించిన అభివృద్ధిని వివరించారు. గ్రామస్తులు విరాళాలు ఇవ్వడం ద్వారా, శ్రమదానం చేయడంద్వారా, ప్రణాళికల విజయానికి తోడ్పడాలని అంటూ యువజనసంఘంవారి కృషిని అభినందించారు.

అధ్యక్షుని అభినందనాలతో సభముగిసింది.

వైద్యశేఖర శ్రీ పొన్నాడ వెంకటాద్రి

రాజమండ్రిలో సన్మానం

రాజమండ్రి, ఆగస్టు 3— సుప్రసిద్ధ ఆయుర్వేద వైద్యులు, సంఘ సేవాపరాయణులు అయిన శ్రీ పొన్నాడ వెంకటాద్రి ఇటీవల ఆంధ్రప్రదేశ్ నాయీ బ్రాహ్మణ సంఘానికి ఏకగ్రీవంగా అధ్యక్షులుగా ఎన్నికైన సందర్భాన్ని పురస్కరించుకొన్నవారిని సన్మానించేందుకుగాను శ్రీ తిరుపతిరాయ కాంగ్రెసు భవనంలో జీవకారుణ్యానంద స్వచ్ఛసంస్థ తన ఈమధ్య సభ జరిగింది అందులో శ్రీయుతులు చేబోలు చిన్మయ బ్రహ్మం, మండిగ జానారావు తొత్సకవిగార్లు, శ్రీ వెంకటాద్రిగారిమీద ప్రశంసాపద్యాలు చదివారు.

శ్రీయుతులు యరసూరి మల్లికార్జునరావు డాక్టర్‌తో లేటి కవకరాజు, కోసూరి వెంకటరత్నం, సలుమూరి బోతరాజు, దవులూరి ముసలయ్య, వనం నాగేశ్వరరావు, బుగ్గా పాపయ్యశాస్త్రి, అవసరాల కామరాజు పంతులు, రామేన అప్పారాయణ, గొల్లపదాశివరావు, మద్దూరి శివరామకృష్ణయ్య ప్రభృతులు శ్రీ వెంకటాద్రిగారు హితకారిణి సమాజ నిర్వహణలోను, సమాజోద్యమం లోను, ఆయుర్వేద వైద్య ప్రచారంలోను చేస్తున్న కృషిని సంఘ సేవను ప్రస్తుతిస్తూ ప్రసంగించారు.

శ్రీ వెంకటాద్రి తమకు జరిగిన సన్మానానికి సముచితరీతిని ప్రత్యుత్తరమిచ్చిన తరువాత సన్మాన నిర్వాహకుడు శ్రీ పత్రి ప్రకాశరావు వందన సమర్పణ గావించారు.

తిరుపతి మున్సిపల్ కౌన్సిల్

రద్దుచేయాలని కోరుతూ కొందరు సభ్యుల తీర్మానం

తిరుపతి, ఆగస్టు 2 — తిరుపతి మున్సిపల్ కౌన్సిలుకు చెందిన తొమ్మిదిమంది సభ్యులు జులై 21 వ తేదీన కౌన్సిలు ఉపాధ్యక్షులు శ్రీ వి. వెంకటమునిచెట్టి అధ్యక్షతన సమావేశమై తిరుపతి కౌన్సిలును రద్దు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు.

ఈ తీర్మానంలో జులై 21 వ తేదీన తిరుపతి మునిసిపల్ కౌన్సిలు అధ్యక్షులు శ్రీ జి యస్. సుబ్రహ్మణ్యం అధ్యక్షతన ఆమోదించబడిన తీర్మానం చట్టవిరుద్ధమైనదని, అధ్యక్షులు తమ అధికారాన్ని దుర్వినియోగ పరచారని తెలియచేశారు. అధ్యక్షులు మినిట్స్ పుస్తకంలో పై సభ్యులు అంగీకరించని కొన్ని రిమార్కులను చేశారని, పార్టీలు, ముఠాలతో కూడిన ఈ కౌన్సిలు కమిషనర్ వంటి అధికారుల దైనందిన వ్యవహారాలలో కలుగచేసికొంటున్నదని కూడా ఈ తీర్మానంలో వివరించారు. ఈ తీర్మానాన్ని ప్రభుత్వానికి అందచేయవలసిందిగా కమిషనర్‌ను కోరుతూ తీర్మానించారు.

ఈ రోజుందుగురు సభ్యులు జులై 21 వ తేదీన మునిసిపల్ అధ్యక్షుని వద్దనుంచి బహిష్కరణ జరిపినప్పుడు, వారు తీర్మానానికి విరవన తెలియచేసినట్టుగా రికార్డు చేయలేదని, కౌన్సిలు సభ్యులు శ్రీ సి. లక్ష్మీపతి సభకు హాజరయినట్టు కాని, తమ తీర్మానాలనుగాని రికార్డు చేయలేదని ఇది అధ్యక్షులు తమ హక్కును దుర్వినియోగం చేయడమని ఆరోపిస్తూ మరొక తీర్మానం చేశారు.

ఈ తీర్మానాలను సభకు హాజరయిన సభ్యులు శ్రీయుతులు వి. యస్. గురవారెడ్డి వి. రమునాథరావు, పి. దశమునిరెడ్డి, యస్. నారాయణచెట్టి, యమ్. వెంకట్రామయ్య, వి. మునిస్వామి, సి. లక్ష్మీపతి, ఎస్. వంగారెడ్డిగార్లు ఏకగ్రీవంగా ఆమోదించారు.

సత్యాగ్రహ సమాజ్ లక్ష్యాలు

శ్రీ గోరా వివరణ

విజయవాడ, ఆగస్టు 3—అఖిలభారత సత్యాగ్రహ సమాజ్ అధ్యక్షుడు శ్రీ గోవరాజు రామచంద్రరావు నేడిక్కడ మాట్లాడుతూ పార్లమెంటులో పార్టీ బ్లాకులు రద్దు చేయాలని విప్‌లను తొలగించాలని కోరే నిమిత్తం సత్యాగ్రహ సమాజ్ వచ్చే ఆక్టోబర్ ఎనిమిదవ తేదీన సేవాగ్రామంనుంచి ఢిల్లీకి కాని నడకను యాత్ర ప్రారంభింపగలదని, తాను దానికి నాయకత్వం వహించగలనని అన్నారు.

వచ్చే సాధారణ ఎన్నికలలో పార్టీ టిక్కెట్లుగల అభ్యర్థులకు ఓటు చేయవలదని సమాజ్ ప్రజలను కోరగలదని కూడా ఆయన అన్నారు.

గత జులై 20 వ తేదీన హుబ్లీలో జరిగిన సమాజ్ మొదటి మహాసభ ఆమోదించిన తీర్మానాలపై శ్రీ గోరా వక్తలు వారితో ప్రసంగిస్తూ మంత్రులూ, శాసన సభ్యులు తమ తమ నివాసాలను ఇప్పటి భవనాలనుంచిమార్చి సామాన్యప్రజల జీవన ప్రమాణానికి సన్నిహితంగా వుండే ప్రదేశాలలో నివసించాలన్నది, విదేశాలలోని భారతీయప్రతినిధులకిచ్చే అత్యధిక జీతాలను అలవెన్సులను తగ్గించాలన్నది కూడా తమ సమాజ్ కార్యక్రమంలోవున్న దన్నారు.

మాదేపల్లిలో వనమహోత్సవం

పెదపాడు, ఆగస్టు 3— గత నెలలో జరిగిన వనమహోత్సవాల సందర్భంలో మాదేపల్లిలో జరిగిన సభలో మాట్లాడుతూ పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టర్ శ్రీ పై. ఎస్. సర్దార్‌ఖాన్ గ్రామాలలో వున్న చెరువు గట్లమీద, ఇతర బంజరు భూములలోను పలవృక్షాలు నాటడంవల్ల పంచాయతీలకు అదనపు ఆదాయం లభించగలదని అన్నారు.

ఈ వనమహోత్సవాన్ని గ్రామ పంచాయతీ, పెదపాడు పంచాయతీ సమితి నిర్వహించాయి

అనేకమంది అధికారులు, అనధికారులు పాల్గొన్న ఈ ఉత్సవంలో కొబ్బరి, జామి తదితర పలవృక్షాలను నాటారు.

కాయకూర విత్తనాలను, వర్షి ఎరువు విత్తనాలను గ్రామస్థులకు పంచిపెట్టారు.

ఆంధ్రప్రదేశ్ షికార్ క్లబ్ సమావేశం

హైదరాబాద్, ఆగస్టు 3 — విదేశ యాత్రకుల సౌకర్యార్థం ఆంధ్రప్రదేశ్ షికార్ క్లబ్‌కు చెందిన ఒకవేట విభాగానికి ఏర్పాట్లు చేయాలని క్లబ్ సర్వసభ్య సమావేశం నిర్ణయించింది

ఒక రాపిడ్‌కోచింగ్ స్కూలును ప్రారంభించాలని కూడా క్లబ్ నిర్ణయించింది.

జులై నిడవ తేదీన వనమహోత్సవ సందర్భంలో నార్నెపాడు పంచాయతీ పాఠశాల విద్యార్థులు తీయించుకొన్న ఫొటో

విజయవాడలో "మోడరన్ చిల్డ్రిన్ క్లబ్"

ఆగస్టు 15 వ తేదీన ప్రారంభోత్సవం

విజయవాడ, ఆగస్టు 3—విజయవాడలో మోడరన్ చిల్డ్రిన్ క్లబ్బుకు ఆగస్టు 15 వ తేదీన ప్రారంభోత్సవం జరుగుతుంది. ఈక్లబ్బులో 4 నుంచి 16 సంవత్సరాల వరకు వయస్సుగల పిల్లలందరు (బాలురు, బాలికలు) సభ్యులుగా చేరవచ్చు.

ఈ క్లబ్బు తరపున 15 రోజుల కొకసారి ఆదివారం ఉదయం పిల్లల ప్రదర్శనలు జరుగుతాయి. ప్రదర్శనలలో ఈ క్రింది అంశాలు వుంటాయి.

పాటలు : సినిమా పాటలు, శాస్త్రీయ సంగీతం, సరళ సంగీతం హాస్యపాత్రలు, చిన్న చిన్న నాటకాలలో పద్యాలు చదవడం.

వాద్య సంగీతం : ఏ సంగీత మయినా వాయించవచ్చును

నృత్యం : సినిమా రికార్డులతో శాస్త్రీయ నృత్యం. వాద్యములతో రాక్ అండ్ రోల్ నృత్యంకాని, జానపదగీతాలు లేక సరళ నృత్యం.

ఉత్తమ ప్రదర్శనలకు బహుమతులనిస్తారు.

శ్రీ మద్దాలి శేషగిరిరావు మృతి

రవీంద్ర లలితకళాసమితిలో సంతాపసభ

విజయవాడ, ఆగస్టు 2— రవీంద్ర లలిత కళాసమితి అధ్వర్యాన సమితి కార్యాలయంలో జులై 29 వ తేదీ సాయంత్రం ఆరు గంటలకు నటరాజ మద్దాలి శేషగిరిరావుగారి మృతి సందర్భంలో సంతాపసభ జరిగింది. శ్రీ బందా కనకలింగేశ్వరరావుగారు అధ్యక్షత వహించారు. శేషగిరిరావుగారు నాట్యకళను ఒక తపస్సుగ యెంచి కృషి చేశారని సచ్ఛీల సంపన్నులని, వర్తమాన నటులు వారినుండి స్ఫూర్తిని గ్రహించవలెనని అన్నారు.

శ్రీ గూడూరు నమశ్శివాయగారు మద్దాలి శేషగిరిరావుగారితో గల పరిచయాన్ని వివరిస్తూ శేషగిరిరావుగారి జీవిత చరిత్రను, నాటక జీవితాన్ని సభికులకు తెలియజేస్తూ వారియొక్క నిరాడంబరతను కొనియాడారు.

తదుపరి శ్రీయుతులు గోనెళ్ల వెంకటేశ్వర్లు, జె యల్. నరసింహారావుగార్లు వారి నటనా విశేషాలను వివరించారు.

అనంతరం సభవారు నటరాజ మద్దాలి శేషగిరిరావుగారి ఆత్మశాంతి నిమిత్తం ఒక నిమిషంపేపు మౌనంగా నిలబడి శ్రద్ధాంజలి ఘటించారు. సమితి అధ్యక్షులైన శ్రీ శ్రీనివాస చక్రవర్తి వందన సమర్పణతో సభ ముగిసింది.

బందరు కౌన్సిల్ సంఘ సమావేశం

వాదోపవాదాల మధ్య సమావేశం వాయిదా

బందరు, ఆగస్టు 2—పురపాలక సంఘ యాజమాన్యంలోని విద్యుచ్ఛక్తి సంస్థను ప్రభుత్వం తమవరం చేసుకునే గడువు సమీపిస్తున్నందున మరల గడువు పెంచవలసినదిగా ప్రభుత్వాన్ని అభ్యర్థించేందుకు మరల రాయబార వర్గంలో పురపాలకసంఘాధ్యక్షులు, ఉపాధ్యక్షులు, సభ్యుడు శ్రీ విన్నకోట వెంకటస్వామినాయుడుగార్లు రాయబార కమిటీగా ఆమోదించాలనే తీర్మానంపై ప్రతిపక్షానికి చెందిన డాక్టరు కుప్పావెంకట్రామ శాస్త్రిగారిని కూడా రాయబార వర్గంలో చేర్చవలసినదిగా మరో ప్రతిపక్ష సభ్యుడు శ్రీ నిమ్మగడ్డ గురుమూర్తి సూచించగా నిరాకరించినందున ప్రతిపక్షసభ్యులు అసమ్మతిని సూచిస్తూ సమావేశంనుంచి నిష్క్రమించారు. ఈ విషయంలో కాంగ్రెసు సభ్యులు శ్రీ యుతులు కాకర్లమూడి సత్యనారాయణరావు, వడ్డి రంగారావుగార్లు మధ్య తీవ్ర వాదోపవాదాలు జరగడంవలన మరికొంతమంది కాంగ్రెసు సభ్యులు సమావేశం నుంచి నిష్క్రమించారు. దానితో సమావేశానికి కోరం లేకపోవడంవలన సభాధ్యక్షులు, పురపాలకసంఘఉపాధ్యక్షులైన శ్రీ ఆకుమారి వెంకటరామారావు సమావేశాన్ని వాయిదా వేశారు.

నక్రేకల్లు పంచాయతీ సమితి

ప్రాథమిక పాఠశాలలలో మధ్యాహ్న భోజన వసతి ఏర్పాటు

నక్రేకల్లు, ఆగస్టు 3— నల్లగొండ జిల్లా నక్రేకల్లు పంచాయతీసమితిలో దాదాపు 48 ప్రాథమిక పాఠశాలలు వున్నాయి. గత సంవత్సరం నాలుగుచోట్ల మధ్యాహ్న భోజన సౌకర్యాలు ఏర్పాటుచేశారు. ఈ ఏడాది సాధ్యమైనన్ని ఎక్కువచోట్ల ఏర్పాటు చేయడానికి నిర్ణయించారు.

బ్లాకులోవున్న అధికారులకు, అనధికారులకు, ఈ కార్యనిర్వహణను అప్పగించారు

సమితిలో బాగా వెనుకబడిన గ్రామమైన గుడివాడలో మొదటి కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. సమితి అధ్యక్షుడు జులై 22 వ తేదీన దీనికి ప్రారంభోత్సవం చేశారు. ఈ పథకాన్ని జయప్రదంగా నిర్వహించడానికి బ్లాకు అన్నివిధాలా సహాయం చేసింది.

కరీంనగర్ జిల్లా గ్రంథాలయ సంఘం

నూతన నియమావళి ఆమోదం

కరీంనగర్, ఆగస్టు 3 — స్థానిక జిల్లా గ్రంథాలయ సంఘ నిత్య సభ్య సమావేశం ఇటీవల సంఘం కార్యాలయంలో శ్రీ కె. వి. లక్ష్మీరెడ్డి అధ్యక్షతను జరిగింది. జిల్లా నలుమూలల నుండి 26 గురు ప్రతినిధులు సమావేశంలో పాల్గొన్నారు.

కార్యదర్శి శ్రీ వి. వెంకటరామారావు సంఘం గత పదవత్సర కార్య కలాపాలను సమీక్షిస్తూ నివేదిక సమర్పించారు.

ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘం రూపొందించిన జిల్లా శాఖల నియమావళి సమావేశంలో చర్చించి ఆమోదించారు.

కృష్ణాజిల్లా గ్రంథాలయ సంఘం ఏర్పరచుకున్న ఉప నియమావళికూడా చర్చించి వాదాపు దానినే ఆమోదిస్తూ, అవసరమైన కొద్దిపాటి మార్పులు, చేర్పుల విషయం అధికార మిస్తూ ముగ్గురు సభ్యులతో ఒక ఉప సంఘాన్ని ఎన్నుకున్నారు.

ఈ దిగువ సభ్యులతో నూతన సంవత్సర కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షులు : శ్రీ వి. వెంకటరామారావు, ఉపాధ్యక్షులు : శ్రీ కె. దామోదరరావు, కార్యదర్శి : శ్రీ టి. ముకుందం, సహాయ కార్యదర్శి : శ్రీ ఎమ్ వి. నరసింహారెడ్డిగార్లు. మరొక ఆరుగురిని కమిటీ సభ్యులుగాకూడా ఎన్నుకున్నారు. మరి కొందరిని అవసరమైతే గ్రంథాలయ కార్యక్రమాలకు అధ్యక్షులు అధికారులుగా నిర్మాణించారు.

శ్రీ ఎమ్. వి. నరసింహారెడ్డి వందన సమర్పణ చేశారు.

నారాయణపేట నీటి సరఫరా స్కీము

మునిసిపాలిటీ విజ్ఞప్తి పరిశీలనకు మంత్రి హామీ

నారాయణపేట, ఆగస్టు 3—నారాయణపేట నగర పురపాలక సంఘం జులై 22 వ తేదీన స్థానిక సత్యనారాయణ టాకీస్‌లో ఆంధ్రప్రదేశ్ ఆర్థిక న్యాయశాఖ మంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డికి, నారాయణపేట పురపాలకసంఘం మాజీ అధ్యక్షులు శ్రీ రామచంద్రరావు కళ్యాణికి పౌర సన్మానం జరిపారు.

తెలంగాణా ప్రాంతీయ సంఘం అధ్యక్షుడు శ్రీ కె. అచ్యుతరెడ్డి సభకు అధ్యక్షత వహించారు.

పురపాలకసంఘం అధ్యక్షుడు శ్రీ పి. రాజ మల్లయ్య సన్మానపత్రాలను చదివారు.

గత పది సంవత్సరాలలో ఆంధ్రప్రదేశ్‌లోని జనసంఖ్య 15 శాతం వృద్ధికాగా, నారాయణపేటలో 25 శాతం తగ్గినట్టు, ఆ తడుగుదలకు తమ ఆందోళనను వ్యక్తపరిచారు.

ముఖ్యంగా చేనేతపై ఆధారపడిన నారాయణపేట వాసులు మరమగ్గాల పోటీకి నిలబడలేక జీవనోపాధికై ఇతర రాష్ట్రాలకు వలస పోతున్నారని సన్మానపత్రంలో తెలియచేశారు.

తృతీయ ప్రణాళికాకాలంలో నీటి సరఫరా పథకాన్ని నిర్వహించాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు.

ఆహార ధాన్యాలపై అమ్మకపు పన్నును తొలగించాలని, నారాయణపేటలో సబ్ ట్రెజరీని నెలకొల్పాలని వారు మంత్రికి విన్నవించారు.

పురపాలక సంఘంవారి కోర్కెలను సాధ్యమైనంతతో పరిశీలించగలనని, సబ్-ట్రెజరీ ప్రారంభించడానికి తగిన చర్యలు తీసుకొనగలనని మంత్రి సమాధానం చెప్పారు

అక్కడకు వచ్చినవెంటనే మంత్రి హరిజనవాడలో పాఠశాలకు ప్రారంభోత్సవం చేశారు.

నూజివీడు అసెంబ్లీ నియోజకవర్గం

నూజివీడు, ఆగస్టు 3—నూజివీడు అసెంబ్లీ నియోజక వర్గానికి కాంగ్రెస్ టిక్కెట్టుకోసం తాము అప్లికేషన్ పంపినట్టు శ్రీ మాదల వెంకటేశ్వరరావుగారు పత్రికా విలేకర్లతో చెప్పారు.

శ్రీ మాదల వెంకటేశ్వరరావుగారు గత 15 సంవత్సరాలనుంచి కాంగ్రెసు సంస్థలో కృషిచేస్తూ ప్రస్తుతం నూజివీడు తాలూకా మార్కెటింగ్ సొసైటీ అధ్యక్షులుగా, అగిరిపల్లి మేజరు పంచాయితీ అధ్యక్షులుగా, నూజివీడు పంచాయితీసమితి సభ్యులుగా వుంటున్నారు.

కృష్ణాజిల్లా పరిషత్ సభ్యులు, నూజివీడు తాలూకా నూగొండపల్లి పంచాయతీ అధ్యక్షులు శ్రీ మంగళగిరి కృష్ణమూర్తిదాసుగారు దివితాలూకా నిడుమోలు (రిజర్వు) సీటుకు కాంగ్రెసు టిక్కెట్టుకోసం దరఖాస్తు చేయనున్నట్లుల తెలియ జేశారు.

కాకినాడ వైశ్య యువజన సంఘం

కాకినాడ, ఆగస్టు 3—కాకినాడ రెవిన్యూ ఆఫీసరు శ్రీ జె వెంకటరావు నెల్లూరు మునిసిపాలిటీ మేనేజరుగా బదిలీ అయిన సందర్భంలో వైశ్య యువజన సంఘసభ్యులు ఇటీవల ఆయన గౌరవార్థం విందు చేశారు. సంఘ కార్యదర్శి శ్రీ గుళ్ళపూడి బ్రహ్మజీరావు ఆహూతులకు స్వాగతమిచ్చారు. మునిసిపల్ కమిషనర్ శ్రీ వి. సుబ్బయ్యచౌదరి, ప్రముఖ వర్తకులైన శ్రీయుతులు రేపాల సత్యనారాయణమూర్తి, బచ్చు వెంకటాచలం, సి ఆర్. జామ్, పీర్రాజు, పైండా చలమయ్య, యం. మాణిక్యం, వి మార్కండేశ్వరరావు ప్రభృతులు విందుకు హాజరైనారు.

సంఘాధ్యక్షులు పైండా వెంకటనారాయణ యం యల్ సి ఉన్నతపదవి నలంకరించినన్న మెట్రావును అభినందించారు. వెంకట్రావు తమకు జరిపిన గౌరవ సత్కారానికి ధన్యవాదాలర్పించారు. శ్రీ జి బ్రహ్మజీరావు వందన సమర్పణ గావించారు.

కృష్ణా బ్యారేజి బంజర్ల వేలం

విరమించాలని శ్రీ వేమవరపు వెంకటేశ్వర్లు విజ్ఞప్తి

హైదరాబాద్, ఆగస్టు 3—కృష్ణాబ్యారేజి పథకం క్రింద కరగల బంజరు భూములు వేలం వేయడానికి నిశ్చయించబడిందన్న వార్తపై తన అసమ్మతిని తెలియజేస్తూ కొండపేడు ఇరిగేషన్ కమిటీ కార్యదర్శి శ్రీ వేమవరపు వెంకటేశ్వర్లు (నిరాల) గారు నేడొక ప్రకటనచేశారు. ఆ ప్రకటనలో ఇలా వివరించబడింది:

"ఈ పథకంక్రింద కరగల దాదాపు 23 వేల యకరాలు బంజర్లు వేలంవేసి తద్వారా వచ్చే డబ్బును హరిజనుల ఆర్థికాభివృద్ధికి గాను వినియోగించాలని ఇటీవల ప్రభుత్వం నిశ్చయించింది. కాని, ఈ స్కీముక్రింద మొత్తం కృష్ణ, గుంటూరు జిల్లాలలో కలిపి 12 వేల యకరాలు కూడా లేవు అందులో నిరాలలో ఎనిమిది వేల యకరాలు గల కొండపేడు పడమర బంజరు భూములు పంచడం దాదాపు పూర్తిచేయబడింది. ఇంకాకొండపేడు తూర్పు భూములు 4, 5 వందలు మాత్రం పంపకం కావలసివుంది. పైగా ఈ భూములు 10, 15 సంవత్సరాలకు పైగా అన్యితరగతుల వేదల ఆక్రమణలోవున్నవి. బంజర్ల పంచిబీ గత విధానం ప్రకారం తమకు చెందగలవన్న ఆశకొంది వేదలు విపరీతంగా డబ్బు, శ్రమ ఖర్చుజేసి పలపాయానికి తెచ్చుకున్నభూములు ఎన్నో ఉన్నవి. ఈ దశలో ఇరిగేషన్ కన్‌సల్టేటివ్ కమిటి చెప్పిందన్న సాకుతో ప్రభుత్వం త్వరపడి వేలంపేసి నిర్దయం జేయడం ఎవరికైనా ఆశ్చర్యం, ఆసంతృప్తి కలుగజేస్తుంది

"ఇప్పటికే ప్రజలలో ఆందోళన ప్రబలింది. కొండపేడు బంజర్ల పంపకాన్ని గుంటూరు జిల్లాకలెక్టరు నిలుపుదలచేశారు. లోగడ శ్రీ ప్రకాశంపంతులుగారు, మేము ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి గారలకు ఈ సంగతి వివరించినప్పుడు దీనిని తిరిగి పరిశీలిస్తామని మాట యిచ్చారు. ఇంతలో ఈ ప్రకటన ఆందోళనను రేకెత్తిస్తున్నది. ప్రభుత్వం వెంటనే ఈ జి. ఓ. ను నవరించి ఆవాంఛనీయ పరిస్థితులు యేర్పడకుండా చూడాలని అది అందరికి శ్రేయస్కరమని కోడుతున్నాను."

గుడివాడ రైస్ మిల్లర్స్

సదరన్ రైల్వే జనరల్ మేనేజర్‌కు వినతిపత్రం సమర్పణ

గుడివాడ, ఆగస్టు 3—గుడివాడ డివిజన్ రైస్‌మిల్లర్స్ అసోసియేషన్‌వారు దక్షిణ రైల్వే జనరల్ మేనేజర్‌కు ఈ క్రింది అంశాలు గల వినతి పత్రా న్నొకదానిని సమర్పించారు.

"నియ్యం ఎగుమతికోసం వ్యాగన్లను సరఫరా చేయాలని మేము ఆందోళన చేస్తున్నప్పటికి ఏమీ ప్రయోజనం లేకుండా ఉన్నది రైస్ మిల్లింగ్ పరిశ్రమను దృష్టిలో పెట్టుకొని చాలినన్ని వ్యాగన్లను సక్రమంగా సరఫరా చేయాలని కోరుతున్నాము.

గుడివాడ రైల్వే అధికారులు ఇ టెండ్లను రిజిస్ట్రేషన్ చేయడానికి విముఖత చూపుతున్నారు కావున ఇండెంట్లను అంగీకరించవలసిందిగా తక్షణ ఉత్తర్వులు చేయవలసిందని కోరుతున్నాము.

ఒక్కొక్క వ్యాగన్‌ను లోడ్ చేయడానికి 20 రూపాయలను వసూలు చేస్తున్నారు. ఇది అక్రమమైనదని కాబట్టి ఇదివరకు వసూలు చేసినంతే చేయాలి. గుడివాడ ప్రాంతంలోని 50 రైసు మిల్లులకు గుడివాడే కేంద్ర స్థానం కాబట్టి కనీసం రోజుకు 50 వ్యాగన్లను సరఫరా చేయాలి. లోడింగ్ ప్లాట్‌ఫారంమీద సరియైన సౌకర్యాలు లేవు మండవల్లి, కైకలూరు స్టేషన్లకు కూడా వ్యాగన్లను సరఫరా చేసి రైస్‌మిల్లింగ్ పరిశ్రమకు న్యాయం చేకూర్చుతారని ఆశిస్తున్నాము."

పట్టణ రవాణా ఉద్యోగుల సంఘం

ఎనిమిదవ వార్షికోత్సవం

విజయవాడ, ఆగస్టు 3 స్థానిక మోటార్ ట్రాన్స్‌పోర్ట్ ఎంప్లాయీస్ యూనియన్ ఎనిమిదవ వార్షికోత్సవ సభ రామమోహన లైబ్రరీ హాలులో గత వారంలో జరిగింది. విషయ నిర్వహణ సభ శ్రీ వేదుల జగన్నాథరావు అధ్యక్షతను సమావేశమై మోటార్ కార్మికుల నెదుర్కొంటున్న వివిధ సమస్యలను చర్చించిన పిదప ఈ క్రింది తీర్మానాలు చేశారు:

బస్సుల జాతీయకరణ వలన కార్మికులకు సర్వీసు, వేతనంలోను నష్టం కలుగుతున్న విషయాలను సమీక్షించారు. జాతీయకరణలో రోడ్డు రవాణా కార్పొరేషన్‌వారు మోటారు కార్మికుల పాతసర్వీసును పూర్తిగా గుర్తించడం అవసరమని. ఈ సమస్యపై కార్పొరేషన్ [illegible] దానికి భారత జాతీయ [illegible] కాంగ్రెస్ ఆంధ్ర శాఖను కోరు[illegible]

మోటారు కార్మికుల దళాన్ని కార్మికుల సంఖ్యతో నిమిత్తం లేకుండా అన్ని మోటారు శాఖలలోనూ అమలు పర్చాలని, మోటారు కార్మికుల రిటైరుడు కనీవేతనాలను రాష్ట్రప్రభుత్వం ఆమోదించి వర్తింపచేయవలసిందిగా ప్రభుత్వాన్ని కోరారు

అదే రోజు రాత్రి డాక్టర్ కోటి [illegible] సూర్యనారాయణ అధ్యక్షతన బహిరంగ సభ జరిగింది. యూనియన్ కార్యదర్శి శ్రీ కోడె బోయిన రామారావు గత ఎనిమిది సంవత్సరాల చరిత్రను సమీక్షించారు

అనంతరం బి ఎన్ టి యు సి ఆంధ్రశాఖ అధ్యక్షులు శ్రీ వేదుల జగన్నాథరావు మాట్లాడుతూ, భారత దేశంలో కార్మికుల పురోభివృద్ధికి సక్రమ మార్గాన నడవగలిగిన ఏకైక సంస్థ భారత జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ [illegible] ఒకే [illegible] యూనియన్ [illegible] సమాజ [illegible] కార్మికుల [illegible] హక్కులను గురించి వివరించి, కట్టుబాటు, పట్టుదల ఎంతైనా అవసరమన్నారు. శ్రీ గుత్తా రామారావు వివిధ సమస్యలను గురించి మాట్లాడుతూ, సమష్టిగా కార్మికోద్యమాన్ని నిర్మించుకొనాలని వక్కాణించారు.

అధ్యక్షులు డాక్టర్ మధుసూదనరావు మాట్లాడుతూ, జాతీయం చేసిన నాటినుంచి నేటివరకు కార్మికులకు నష్టాలే జరుగుతున్న అన్యాయాలను గుర్తుచేసి ఈ అన్యాయాలను కార్మికవర్గం ఎదుర్కోవాలని హితవు పలికారు. వందన సమర్పణతో సభ ముగిసింది.

1961-62 సంవత్సరానికి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

శ్రీయుతులు కె మధుసూదనరావు (అధ్యక్షులు). కె ఎస్ రాజు (ఉపాధ్యక్షులు). కె. రామచంద్రరావు (కార్యదర్శి). కె. మధుసూదనరావు (సహాయ కార్యదర్శి), పి. సాంబశివరావు (కోశాధికారి); మరి పదిమంది కమిటీ సభ్యులు.

కేంద్ర ప్రభుత్వం న్యాయ సలహాదారు

డాక్టర్ కె. కృష్ణారావుకు బందరులో సన్మానం

బందరు, ఆగస్టు 3. బందరు నివాసి, భారత ప్రభుత్వం విదేశ వ్యవహారాల మంత్రిత్వ శాఖలో న్యాయ సలహాదారు అయిన డాక్టర్ కె కృష్ణారావు గౌరవార్థం గత వారం స్థానికసివిల్ ఇంజనీరింగ్ కాలేజిలో ఒక సభ జరిగింది. కాలేజి విద్యార్థులు, ఇతరులు అడిగిన కొన్ని ప్రశ్నలకు డాక్టర్ కృష్ణారావు సమాధానం చెప్పారు.

ప్రొఫెసర్ చౌదరి సభకు అధ్యక్షత వహించారు. శ్రీ ఆదినారాయణమూర్తి అభివందనాలు అందచేశారు.

జులై 26వ తేదీన డాక్టర్ కృష్ణారావు "అంతర్జాతీయ న్యాయశాస్త్రం"న్ని గురించి బార్‌అసోసియేషన్‌లో ప్రసంగించారు శ్రీ వి ఉదయభీమరావు ఆయనను సభ్యులకు పరిచయం చేశారు

చౌడేపల్లి సమితి గ్రామ

సమష్టి మార్కెట్ సమస్యపై కామన్వెల్త్ ప్రధానుల సమావేశం

—మాక్మిలన్ ప్రకటన

లండన్, ఆగస్టు 2—

సమష్టి మార్కెట్ సమస్యను చర్చించాలని కామన్వెల్త్ కోరినట్టయితే కామన్వెల్త్ ప్రధానుల సభను కాని, మంత్రుల సభను కాని బ్రిటన్ ఏర్పాటు చేయగలదని బ్రిటిష్ ప్రధాని మాక్మిలన్ నేడు వాగ్దానం చేశారు.

"యూరప్‌తోను, సమష్టి మార్కెట్‌తోను భవిష్యత్తులో గ్రేటన్‌కు ఉండవలసిన సంబంధాలను గురించి ఇప్పుడు తలయెత్తిన సమస్యలు బ్రిటిష్ చరిత్రలోకెల్లా అత్యంత క్లిష్టమైనవి, ప్రధానమైనవి కూడా" అని మాక్మిలన్ ఉద్ఘాటించారు.

కామన్స్ సభలో రెండురోజుల చర్చను ఆయన ఈ పేజీ ప్రారంభంలో, సమష్టి మార్కెట్‌లో సభ్యత్వం కోసం సంప్రదింపులు జరపాలన్న ప్రభుత్వ నిర్ణయాని, సభ ఆమోదించాలని కోరుతూ ఒక తీర్మానాన్ని ప్రవేశపెట్టారు.

రేపర్రాత్రి తీర్మానంపై ఓటింగ్ జరుగుతుంది.

"యూరప్ సమైక్యం, కామన్వెల్త్ భద్రతకు. స్వేచ్ఛా ప్రపంచపు సంఘటిత శక్తి—ఈ మూడూ ప్రధాన సమస్యలే. ఈ మూడిటికి పరస్పరం సంబంధ మున్నదికూడా అనడంవలన వాటి అభివృద్ధికొరకు బ్రిటన్ నిర్మాణాత్మక కృషి జరపవలసి వున్నదనే విశ్వాసంతో మేము చేస్తున్నదేనని సభ ఆమోదించాలని కోరుతున్నా"మని మాక్మిలన్ వక్కాణించారు.

"యూరప్ సమైక్యానికి ప్రారంభమైన ఉద్యమంనుంచి వేరువేరిన దునకామన్వెల్త్‌కు బాగా తోడ్పడగలమా? యూరప్ సమైక్యాభివృద్ధికి ఇంగే కృషిలో మన పాత్ర ను పూర్తిగా నిర్వహించడం ద్వారా కామన్వెల్త్‌కు ఉత్తమ సహాయాన్ని అందివ్వగలమా?" అని మాక్మిలన్ ప్రశ్నించి, కామన్వెల్త్ సభ్యులకు, ఏకాకి అయిన బ్రిటన్ ఎందుకూ కొరగానిదవుతుందని, ఈ విషయాన్ని కామన్వెల్త్ అర్థం చేసుకొన్నట్టు తాను భావిస్తున్నానని అన్నారు.

"మన కామన్వెల్త్ ప్రయోజనాలకు, యూరపియన్ ప్రయోజనాలకు మధ్య వైరుధ్యం వున్నదనుకోవడం పొరపాటు"ని ఆయన వివరించారు.

భారతీయునికి మెగ్సేసే బహుమతి

మనీలా, ఆగస్టు 2—"జాగాంతర్" అనే బెంగాలీ దినపత్రిక సహాయ సంపాదకుడు శ్రీ అమితాభ చౌదురి జర్నలిజం, సాహిత్యాలకు లభించే మెగ్సేసే బహుమతి పొందారు.

ఈ బహుమతి క్రింద ఆయనకు దాదాపు 60 వేల రూపాయలు లభిస్తాయి. మెగ్సేసే సంస్థ ఈ విషయాన్ని నేడిక్కడ ప్రకటిస్తూ శ్రీ చౌదురి సమాజ శ్రేయస్సుకు, వ్యక్తిగత హక్కుల కోసం పరిశ్రమించిన ప్రతికారచయిత అని పేర్కొన్నది.



హైదరాబాద్‌లో మొన్న ఆంధ్రప్రదేశ్ లాకమిషన్‌కు గవర్నర్ శ్రీ భీమసేన సచార్ ప్రారంభోత్సవం చేసినప్పటి దృశ్యం

సమితిలో చైనా సభ్యత్వానికి అమెరికా వైముఖ్యం

లావోస్‌లో కమ్యూనిస్టు ప్రాబల్యానికి దారితీసే రాజీకి అంగీకరించబోమని కెనెడీ ప్రకటన

వాషింగ్టన్, ఆగస్టు 2—

ఐక్యరాజ్యసమితిలో చైనా చేరికను అమెరికా ఇక ముందు కూడా పట్టుదలతో వ్యతిరేకించగలదని, ఫార్మోజా సభ్యత్వాన్ని సమర్థించగలదని ప్రెసిడెంట్ కెనెడీ, కొమింటాంగ్ చైనా ఉపాధ్యక్షుడు చెన్‌చెంగ్‌తో కలిసి చేసిన ఒక ప్రకటనలో పునరుద్ఘాటించారు.

మంగోలియా రిపబ్లిక్, మారిటానియా దేశాలు సమితిలో సభ్యత్వం కోసం పెట్టుకొన్న దరఖాస్తులను గురించి అమెరికన్, కొమింటాంగ్ నాయకులు తమ అభిప్రాయాలను పరస్పరం తెలియచేసుకొన్నారని ఈ సంయుక్త ప్రకటన పేర్కొన్నది.

రష్యా "వీటో" అధికారాన్ని ఉపయోగించడంవలన సమితిలో మారిటానియా ప్రవేశ ప్రయత్నం విఫలమైనందుకు అమెరికా, ఫార్మోజాలు ఆందోళన వెలిబుచ్చాయి.

మంగోలియా రిపబ్లిక్ సభ్యత్వ సమస్యపై కొమింటాంగ్ చైనా వైఖరి ఏమిటో సంయుక్త ప్రకటనలో పేర్కొనలేదు.

మంగోలియా సభ్యత్వాన్ని ఫార్మోజా వ్యతిరేకిస్తే, ఆఫ్రో ఆసియన్ దేశాలు అసంతృప్తి చెంది పెకింగ్ ప్రభుత్వానికి ప్రాతినిధ్య మివ్వాలని పట్టుబడితాయని అమెరికా భయపడుతున్నది.

ప్రెసిడెంట్ కెనెడీ, కొమింటాంగ్ చైనా వైస్ ప్రెసిడెంట్ చెన్‌చెంగ్‌ల సంయుక్త ప్రకటనలో, బెర్లిన్ సమస్య, కమ్యూనిజం విస్తరణ ప్రమాదం, అంతర్జాతీయ వాతావరణం, ఆసియా పరిస్థితికూడా ప్రస్తావించబడ్డాయి.

స్వేచ్ఛా ప్రపంచం శ్రేయస్సుకోసం సభ్యమ బెర్లిన్‌లో పాశ్చాత్య సేనలు వుండి తీరవలసిందేనని అందులో ఉదహరించారు

లావోస్ భవిష్యత్తును గురించి ఆందోళన వ్యక్తపరుస్తూ, జెనీవా సభ చర్చల ఫలితంగా నిజమైన స్వేచ్ఛా తటస్థత్వంగల లావోస్ అవతరించగలదని ఆశిస్తున్నట్లు కెనెడీ తెలియజేశారు కమ్యూనిస్టు ప్రాబల్యానికి నీటికల్పించే ఏ ఒప్పందాన్నైనా అమెరికా ఆమోదించదని కూడా ఆయన అన్నారు.

విరాయుధీకరణ సమస్య

రష్యా కొత్త ప్రతిపాదన

వాషింగ్టన్, ఆగస్టు 2—విరాయుధీకరణ సమస్యపై సోవియట్ యూనియన్ ఒక కొత్త ప్రతిపాదన చేసిందని, ఈ విషయంపై అమెరికా మిగిలిన సభ్యమరాజ్యాలతో చర్చిస్తున్నట్టు విన్న ఇక్కడ అధికార వర్గాలవారు తెలియ జేశారు.

రష్యా ప్రతిపాదన వివరాలను రహస్యంగా ఉంచారు.

విరాయుధీకరణ విషయంపై ప్రెసిడెంట్ కెనెడీ ముఖ్యసలహాదారుడు జాన్ జె. మెక్లాయ్ ఈ మధ్య రష్యాలో చర్చలు జరిపిన సందర్భంలో ఈ కొత్త ప్రతిపాదన చేయడం జరిగిందని తెలుస్తున్నది.

మెక్లాయ్ ప్రసిడెంట్ కెనెడీతో అంతరంగిక చర్చలు జరపడానికి హఠాత్తుగా వాషింగ్టన్ రావడానికి ఇది ఒక కారణమని భావిస్తున్నారు.

న్యూయార్క్ కొటేన్

న్యూయార్క్, ఆగస్టు 2—

నేటి ఓపెనింగ్	94 64
నేటి క్లోజింగ్	94 57

దక్షిణ వియత్నాంలో కమ్యూనిస్టు గెరిల్లాలు

నిర్మూలించే నిమిత్తం ఇతోధికంగా అర్థిక సహాయానికి అమెరికా యోచన

వాషింగ్టన్, ఆగస్టు 3—

దక్షిణ వియత్నాంలో కమ్యూనిస్టు గెరిల్లాలను తుడిచిపెట్టడానికి ఆ ప్రభుత్వం తీవ్రతరం చేసిన సైనిక చర్యలకు ఆర్థిక సహాయం చేసే ప్రతిపాదనలను తమ ప్రభుత్వం త్వరగా పరిశీలిస్తున్నదని అమెరికా విదేశాంగ శాఖ విన్న ప్రకటించింది.

డాక్టర్ యూజీన్ స్టాలే ఈ ప్రతిపాదనను ప్రెసిడెంట్ కెనెడీకి సమర్పించారని విదేశాంగశాఖ సమీక్షకుడు ఒకరు తెలిపారు. దక్షిణ వియత్నాంకు అమెరికా అధికంగా సాయం చేసే విషయాన్ని చర్చించడానికి సైగాన్ వెళ్ళివచ్చిన అమెరికా ప్రతినిధివర్గానికి డాక్టర్ యూజీన్ స్టాలే నాయకత్వం వహించారు.

అమెరికా విదేశాంగశాఖ ప్రతినిధి శ్రీ లింకన్ వైట్ మాట్లాడుతూ ఏమి చర్యలు తీసుకోబోతారో వివరించడానికి నిరాకరించారు. సైన్యాన్ని హెచ్చించడానికి, గెరిల్లాలను ప్రతిఘటించే దళాలకు శిక్షణ లివ్వడానికి, సాంఘికార్థికాభివృద్ధి కార్యక్రమాలు అమలుపరచడానికి అమెరికా సహాయపడుతుందని మాత్రం ఆయన వెల్లడించారు

ఇదిలా వుండగా దక్షిణ వియత్నాం సాయుధ సైన్యాన్ని హెచ్చించడానికి, అభివృద్ధి కార్యక్రమాలను అమలుపరచడానికి అమెరికా ఆ దేశానికి సహాయం చెయ్యాలని సిఫార్సు చేసిన ఒక నివేదికను ప్రెసిడెంట్ కెనెడీ పరిశీలిస్తున్నారని వైట్‌హౌస్ ప్రతినిధి గత రాత్రి ప్రకటించారు.

ఈ నివేదికను 12 మంది వియత్నామీస్, అమెరికన్లు కలిసి సిద్ధపరిచారు. దక్షిణ వియత్నాంకు ప్రస్తుతం అమెరికా ఏటా ఇస్తున్న ఐదుకోట్ల డాలర్ల సహాయమే కాక మరికొంత అదనపు సహాయం చెయ్యాలని ఈ నివేదికలో సూచించారని తెలుస్తున్నది.

ఈ నివేదికపై ప్రెసిడెంట్ కెనెడీ అభిప్రాయ మేమిటని ప్రశ్నించగా ఈ ప్రతినిధి సమాధానం చెప్పనిరాకరించారు.

ఇటలీ ప్రధాని ఫాన్‌ఫాని మాస్కో రాక

లండన్, ఆగస్టు 2—ఇటలీ ప్రధాని ఫాన్ ఫాని, విదేశాంగమంత్రి సెగ్ని, క్రుశ్చెవ్‌తో చర్చల నిమిత్తం నేడు మాస్కో వచ్చారు

విమానాశ్రయంలో ఇటలీ ప్రధానికి రష్యానేత క్రుశ్చెవ్ స్వాగతమిచ్చారని మాస్కో రేడియో పకటించింది.

మాస్కో వెళ్ళేముందు ప్రధాని ఫాన్‌ఫాని రోమ్‌లో విలేకరులతో మునుపటిసారి రష్యా ఆహ్వానాన్ని తమ ప్రభుత్వం ఆమోదించినదని శాంతిరక్షణకు తాము కృషిచేయగలమని అన్నారు.

బడుగు దేశాల అభివృద్ధికి తోడ్పాటు

అమెరికా విదేశాంగ విధానంపై బొంబాయి సభలో గాల్‌బ్రేత్ వివరణ

బొంబాయి, ఆగస్టు 3—

అమెరికా విదేశాంగ విధానం ప్రధానంగా ఆ దేశం ఆంతరంగిక విధానానికి అనుగుణమైనదేనని అమెరికా రాయబారి ప్రొఫెసర్ జాన్ కెనెత్ గాల్‌బ్రేత్ నిన్న ఇక్కడ అన్నారు.

ఇండో-అమెరికన్ సొసైటీ తన గౌరవార్థం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ఆయన పై విధంగా అన్నారు. సమావేశానికి సొసైటీ అధ్యక్షుడు హెచ్. పి. మోడీక్ అధ్యక్షత వహించారు.

కెనెడీ ప్రభుత్వం అమెరికా ప్రజలందరికీ విద్యా సౌకర్యాలను, ఉద్యోగ భద్రతలను కలిగించడానికి ప్రయత్నిస్తున్నదని, అంతర్జాతీయ రంగంలో అభివృద్ధిచెందని దేశాలకు ఆర్థిక సహాయాన్ని కలుగజేయడానికి, రక్షణ కోరే దేశాలకు రక్షణ ఇవ్వాలని నిశ్చయించుకుందని ప్రొఫెసర్ గాల్‌బ్రేత్ అన్నారు.

ఆ విధంగా ఇతర దేశాల ప్రజల అభివృద్ధితోబాటు వారి స్నేహాన్ని కూడా అమెరికా కొత్త ప్రభుత్వం వాంఛిస్తున్నదని కూడా ఆయన తెలియజేశారు.

ప్రెసిడెంట్ కెనెడీ పరిపాలన ఫ్రాంక్లిన్ రూజ్‌వెల్ట్ అధ్యక్షతక్రింద డెమోక్రటిక్ పార్టీ అనుసరించిన విధానం విస్తరణ మాత్రమేనని ఆయిన ఉద్ఘాటించారు.

తమ ప్రభుత్వం తటస్థ విధానాన్ని, భారతదేశం అనుసరిస్తున్న విదేశాంగ విధానాన్ని హర్షిస్తున్నదని గాల్‌బ్రేత్ పేర్కొన్నారు.

చాలా మంది భావిస్తున్నట్టు పాకిస్తాన్‌కు అమెరికా సైనిక సహాయాన్ని ఎక్కువ చేయలేదని ప్రొఫెసర్ గాల్‌బ్రేత్ నిన్న ఇక్కడ ప్రెస్ గిల్డ్ ఆఫ్ ఇండియా ఆయన గౌరవార్థం ఏర్పాటు చేసిన సమావేశంలో కొన్ని ప్రశ్నలకు సమాధాన మిస్తూ పేర్కొన్నారు.

ఇదివరకటి ఒప్పందం నిబంధనల ప్రకారం మాత్రమే పాకిస్తాన్‌కు అమెరికా సైనిక సహాయాన్ని చేస్తున్నదని ఆయన అన్నారు.

అమెరికా నుంచి లభించే సైనిక సహాయాన్ని పాకిస్తాన్ భారత దేశంపై ఉపయోగించ దనడానికి పూచీ ఏమిటని ప్రశ్నించగా, అమెరికా సహాయం నమ్మకంపైన మాత్రమే చేయడం జరిగిందని ఆయన సమాధానం చెప్పారు.

కాశ్మీర్ విషయంలో అమెరికా మధ్యవర్తిత్వం గురించి ప్రశ్నించగా ప్రొఫెసర్ గాల్‌బ్రేత్ ఇలా అన్నారు.

మాకు "స్నేహంగా వున్న రెండు దేశాలు ఇటువంటి వివాదంలో చిక్కుకొనడం మాకు విచారకంగా వుంది.

"ఈ విషయంలో మేము ఎక్కువ ఉపయోగకరంగా మధ్యవర్తిత్వంగా జరపగలమని మేము భావించడంలేదు"

ఉమ్మడి మార్కెట్‌లో బ్రిటన్ ప్రవేశించడం గురించి ప్రస్తావిస్తూ ఆయన, ఉమ్మడి మార్కెట్‌వల్ల యూరప్‌కు ఎక్కువ లాభం కలుగుతుందని, కాని సభ్యత్వం లేని దేశాలను వెలివేసే అవకాశం కలదని, ఈ దృష్టాంతంతోనే అమెరికా ఈ సమస్యను పరిశీలిస్తున్నదని ప్రొఫెసర్ గాల్‌బేత్ అన్నారు.

ఫ్రెంచి మంత్రికి హామర్‌షెల్డ్ లేఖ

న్యూయార్క్, ఆగస్టు 2 — బెర్లిన్ సమస్యపై ఫ్రెంచి అధికారులతో పారిస్‌లో చర్చలు జరపడానికి అవకాశమివ్వనందుకు తాను చాలా విచారిస్తున్నానని సమితి ప్రధాన కార్యదర్శి హామర్‌షెల్డ్ ఫ్రెంచి విదేశాంగ మంత్రికి వ్రాసిన ఒక లేఖలో పేర్కొన్నారు.

ఈ సమస్యపై తన అభిప్రాయం జర్మనీయా ప్రభుత్వ వైఖరిని ప్రతిబింబిస్తున్నదని ఫ్రాన్సు భావించడం తనకు చాలా ఆశ్చర్యంకలిగించిందని కూడా ఆయన అన్నారు.

తన వైఖరి సమితి ప్రధాన కార్యదర్శి వర్తరించవలసిన విధులవైపైన, సమితి ప్రణాళిక ఆశయాలపైన, గత సమావేశంలో భద్రతా సమితి ఆమోదించిన తీర్మానంపైన సత్యదేశాల వైఖరిపైన ఆధారపడి వుందని హామర్‌షెల్డ్ పేర్కొన్నారు.

సింగపూరు - మలయా కామన్ మార్కెట్

సింగపూరు, ఆగస్టు 3— సింగపూరు, మలయా ఫెడరేషన్‌ల మధ్య పరిమితమైన మార్కెట్‌ను ఏర్పాటు చేయడంలో పరిష్కరించ వలసిన సమస్యల గురించి పరిశీలించే నిమిత్తం ఐక్యరాజ్యసమితికి చెందిన ఇద్దరు ఆర్థిక నిపుణులను ఆహ్వానించాలని సింగపూరు, మలయన్ ప్రభుత్వాలు నిశ్చయించాయి.

దిగ్విజయమైన 2వ వారం
విజయవాడ - వినోదాలో
రాజమండ్రి - శ్రీకృష్ణాలో
N. S. ఫిలింస్
బాయ్ ఫ్రెండ్
షమ్మీకపూర్ - మధుబాల
మ్యూజిక్: శంకర్ - జైకిషన్
11-8-61 నుండి
ఏలూరు - కేవరిలో
త్వరలో: పూర్ణా - విశాఖపట్నం
ఆనంద మహల్ - గుంటూరు
ఆంధ్ర: పూర్ణా ప్రొడక్షన్స్ విజయవాడ
పంపిణీదారు: వాణీ ఫిలింస్, గుంటూరు.



Printed and Published by K. L. N. Prasad at Andhra Printers Ltd., Vijayawada—2, Editor : Narla Venkateswara Rao